


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 02 నవంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 216 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## కెటిఆర్ పాదయాత్ర చేసినా ప్రజలు నమ్మరు

మెదక్ ఎంపి రఘునందన్ రావు విమర్శలు

సంగారెడ్డి,నవంబర్1(అక్షరంన్యూస్ కేటీఆర్‌కు కాంగ్రెస్ పది నెలల పాలనే విసుగొస్తే.. బీఆర్ఎస్ పాలనను ప్రజలు ఎలా భరించారో గుర్తు చేసుకోవాలని మెదక్ ఎంపి రఘునందన్ రావు నిలదీశారు. కేటీఆర్ మోకాళ్ల యాత్ర చేసిన ప్రజలు విశ్వసించరని విమర్శించారు. కేటీఆర్‌కు తన నాన్న, చెల్లె, బావతో పాటు ఎవరిపై నమ్మకం లేదని ఆరోపించారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై రఘునందన్ రావు సెటైర్లు గుప్పించారు.

## ఉచితంగా ఇసుక ఇస్తున్న ఎన్డీయే

- నాసిరకం మద్యం అమ్మితే చర్యలు తప్పవు
- మహిళలకు ఉచిత దీపంతో మేలు చేయాలన్న సంకల్పం
- డబ్బులు కట్టకుండానే సిలిండర్ ఇచ్చేలా ఆలోచన చేస్తున్నాం
- అమరావతిని పట్టాలకు ఎక్కించాం..విశాఖను ఆర్థిక రాజధాని చేస్తాం
- ఉచిత దీపం పతకం ప్రారంభించిన సిఎం చంద్రబాబు



**శ్రీకాకుళం, నవంబర్1** (అక్షరంన్యూస్ ఉచితంగా ఇసుక ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం అని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. ఇసుక విషయంలో అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్టు కింద అరెస్టు చేస్తామని కూడా హెచ్చరించారు.. మా హయాంలో నాసిరకం మద్యం ఉండదు. బెల్టు షాపులు ఉండవు. బెల్టు షాపులు పెడితే బెల్టు తీస్తానని కూడా హెచ్చరించారు. కనీవినీ ఎరుగని విజయాన్ని అందించిన ప్రజల కోసం అనునిత్యం కష్టపడతాం అని అన్నారు. మహిళలు అన్ని వేళలా ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దీపం 2.0లో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈదుపురంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో సీఎం మాట్లాడారు. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలని చెప్పిన విషయం నాకు గుర్తుంది. గ్యాస్ సిలిండర్‌కు మీరు కట్టిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ అయ్యేలా చూస్తాం. సిలిండర్‌కు డబ్బు కట్టే పనిలేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. కట్టెల పొయ్యితో మహిళలు పడిన బాధలు

➢ మిగతా 2వ పేజిలో..

## మాది మంచి ప్రభుత్వమే.. కానీ మెతక కాదు

- ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే ఊరుకునేది లేదు
- శాంతిభద్రతల విషయంలో రాజీపడేది లేదు
- వైకాపా తీరును సహించే ప్రసక్తి లేదు
- షర్మిల రక్షణ కోరితే తప్పకుండా అండగా ఉంటాం
- ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం
- ఏలూరు జిల్లాలో ఉచిత దీపం పథకం ప్రారంభించిన పవన్ కళ్యాణ్



**ఏలూరు, నవంబర్1**(అక్షరంన్యూస్ గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు సరిగా అమలు చేయలేదు.. కుటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేసి చూపుతోందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. దీపం పథకం కింద ఏడాదికి 2,684 కోట్లు, ఐదేళ్లకు13,425 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. దీపం ఉచిత సిలిండర్లు కోటి ఎనిమిది లక్షల మందికి ఇవ్వబోతున్నామని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఏలూరు జిల్లా ద్వారక తిరుమల మండలం ఐఎస్ జగన్నాధపురంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీపం పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 14 ఏళ్ల క్రితం ఐఎస్ జగన్నాధపురం ఆలయానికి

➢ మిగతా 2వ పేజిలో..

## మహారాష్ట్రలో ఎలాంటి గ్యారంటీలను అమలు చేయడం లేదు

- గ్యారంటీల అమలుతో రాష్ట్రం దివాలే
- మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, నవంబర్ 1** (అక్షరంన్యూస్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు, ఏడు అంటూ ఎలాంటి గ్యారంటీలూ ప్రకటించడం లేదని స్పష్టం చేశారు. బడ్జెట్ ఆధారంగా హామీలు ప్రకటించాలని..

➢ మిగతా 2వ పేజిలో..

## భారత్‌లో మరో నాలుగు స్టోర్లు

- యాపిల్ సంస్థ సీఈవో టిమ్ కుక్



**న్యూఢిల్లీ, నవంబర్ 1** (అక్షరంన్యూస్ భారత్‌లో యాపిల్ ఐఫోన్ల విక్రయాలు ఊపందుకున్నాయి. ముంబై, ఢిల్లీలో ఉన్న రెండు స్టోర్ల ద్వారా భారీగా ఆదాయం సమకూరుతోంది. సెప్టెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో కంపెనీకి ఐఫోన్ విక్రయాల ద్వారా భారత్ నుంచి వస్తోన్న ఆదాయం గరిష్ఠ స్థాయికి చేరింది. దీంతో దేశవ్యాప్తంగా

➢ మిగతా 2వ పేజిలో..

## ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత

- రైతులను నట్టే ముంచి ..డైవర్షన్ పాలిటిక్స్
- వ్యతిరేతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లే ఆలోచన
- అవసరమైతే పాదయాత్ర చేస్తామన్న కెటిఆర్



**హైదరాబాద్, నవంబర్1** (అక్షరంన్యూస్ ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉందని, రాజకీయంగా తమకు అనుకూలంగా ఉందిన విపక్ష బిఆర్ఎస్ భావిస్తోంది. దీనిని తమకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లాలని నిర్ణయించింది. ప్రభుత్వ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా కెటిఆర్ పాదయాత్ర ఆలోచన చేస్తున్నారు. అలాగే కార్యకర్తల ఆకాంక్షల మేరకు భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని కేటీఆర్ అన్నారు. ఎక్స్ వేదిగా నిర్వహించిన 'ఆస్క్ కేటీఆర్' క్యాంపెయిన్‌లో యూజర్లు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. దేశంలోని అనేక పార్టీల నేతలు ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంతోపాటు, పార్టీలను బలోపేతం చేసేందుకు

➢ మిగతా 2వ పేజిలో..

## అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

- ఇస్రో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ ఇదే
- బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు సన్నాహాలు





**న్యూఢిల్లీ, నవంబర్ 1** (అక్షరంన్యూస్ భారత అంతరిక్ష సంస్థ ఇస్రో తొలి అనలాగ్ స్పేస్ మిషన్‌ను లద్దాఖ్ లేహ్‌లో ప్రారంభించింది. హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్, ఆకా స్పేస్ స్టూడియో, లడఖ్ విశ్వవిద్యాలయం, ఐఐటీ బాంబే, లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సహకారంతో ఈ మిషన్ చేపట్టింది. మిషన్‌లో భాగంగా ఇస్రో లేహ్‌లో ఓ స్పేస్‌ను సృష్టిస్తుంది. ఇందులో మరో గ్రహంలో పరిస్థితులు ఎలా ఉంటాయో అలాగే ఉంటాయి. దాంతో భూమికి దూరంగా ఉన్న ప్రదేశాల్లోని బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఇస్రో సన్నాహాలు చేయనున్నది. ఇస్రో లేహ్‌లో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ మిషన్ ఇదే. అంతరిక్షం, ఏదైనా ఖగోళ వస్తువు తరహాలో వాతావరణం, పర్యావరణాన్ని పోలి ఉంటుంది. నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా శాస్త్రవేత్తలు తీర్చిదిద్దుతుంటారు. అందులో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు

➢ మిగతా 2వ పేజిలో..

## ఒక్క అంగుళం భూమిని వదులుకోం

- సైనిక దళాన్ని బలోపేతం చేస్తున్నాం
- అత్యాధునిక సైనిక జబితాలో చేర్చుతున్నా : ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, నవంబర్ 1**(అక్షరంన్యూస్ భారత్-చైనా సరిహద్దులో బలగాల ఉపసంహరణ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతమున్న కేంద్ర ప్రభుత్వం దేశానికి సంబంధించిన ఒక్క అంగుళం భూమి విషయంలో కూడా రాజీపడబోమని ఆయన వ్యాఖ్యానించారు. "21వ శతాబ్దపు అవసరాలను దృష్టిలో ఉంచుకుని మనం మన సైన్యాలను, మన భద్రతా

➢ మిగతా 2వ పేజిలో..

## టిజి ఆర్టీసీ మరో కీలక నిర్ణయం

కార్గో సేవల విస్తరణపై దృష్టి.. పార్శిళ్లు నేరుగా ఇంటికి చేర్చనున్నట్లు ప్రకటన

**హైదరాబాద్, నవంబర్1** (అక్షరంన్యూస్) తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ మరో కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ నిర్వహిస్తున్న కార్గో సేవల ద్వారా బుక్ చేసుకున్న పార్సిళ్లను నేరుగా హోమ్ డెలివరీ చేయాలని నిర్ణయంచింది. దీపావళి పండగ సందర్భంగా అక్టోబర్ 31వ తేదీ నుంచి ఈ సేవలను ప్రారంభించింది. ఈ సేవలు రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చాయని తెలిపింది. అలాగే ఈ సేవల ద్వారా బుక్ చేసుకునే పార్సిళ్లకు కేజీల బట్టి రుసుం వసూల్ చేస్తామని వివరించింది. కేజీ నుంచి

➢ మిగతా 2వ పేజిలో..

## ఒక్క అంగుళం భూమిని వదులుకోం

**మొదటిపేజీ తరువాయి..** దళాలను ఆధునిక వనరులతో బలోపేతం చేసుకుంటున్నాం. ప్రపంచంలో అత్యాధునిక సైన్యాల జాబితాలో చేర్చుతున్నాం. ఈ ప్రయత్నాలకు ఆధారం రక్షణ రంగంలో స్వావలంబన" అని నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్‌లోని కచ్ఛ్‌లో ఉన్న సర్ క్రీక్ ప్రాంతంలోని లక్కీ నాలా వద్ద బీఎస్ఎఫ్, ఆర్మీ, నేవీ, వైమానిక దళ సిబ్బందితో ఇవాళ (గురువారం) ఆయన దీపావళిని జరుపుకున్నారు. "నేడు అభివృద్ధి చెందిన దేశంగా అవతరించడమే లక్ష్యంగా వేగంగా ముందుకు సాగుతున్న వేళ మీరందరూ (సైనికులు) ఈ కలల రక్షకులు" అని మోదీ అన్నారు. కాగా తూర్పు లడఖ్ దగ్గర చైనా-భారత్ బలగాల ఉపసంహరణ ప్రక్రియ దాదాపు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా సరిహద్దు పర్యాటకం జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని, దీని గురించి పెద్దగా చర్చించలేదని మోదీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పటిలాగానే ఈ సంవత్సరం కూడా దీపావళి పండగను సైనికుల మధ్య జరుపుకున్నారు. ఇందుకోసం ఆయన ఈ రోజు (గురువారం) గుజరాత్‌లోని కచ్ఛ్‌లో సర్ క్రీక్‌లోని లక్కీ నాలా వద్ద బీఎస్ఎఫ్, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సిబ్బందిని కలిశారు. ఆర్మీ యూనిఫాం ధరించి సైనికులతో గడిపారు. అక్కడున్న సైనికులకు ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సైనికులకు స్వీట్లు పంచిపెట్టారు.

## టిజి ఆర్టీసీ మరో కీలక నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి..** ఐదు కేజీల వరకు రూ. 50. అలాగే కేజీ బరువు దాటిన నాటి నుంచి ఐదు కేజీల వరకు రూ. 60. ఐదు కేజీల నుంచి 10 కేజీల వరకు రూ. 65. పది కేజీలపై నుంచి 20 కేజీల వరకు రూ. 70. 20 కేజీలపై నుంచి 30 కేజీల వరకు రూ. 75 వసుల్ చేస్తామని టీజీఎస్‌ఆర్టీసీ తెలిపింది. కార్గో సేవలతో టీజీఎస్‌ఆర్టీసీకి మంచి లాభాలు వచ్చాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాగే ఈ కార్గో సేవల వలే... పార్సిళ్ల సేవలతో హోమ్ డెలివరీ చేస్తే.. సంస్థకు మరింత ఆదాయం వస్తుందని టీజీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. మరోవైపు తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పేరిట మహాలక్ష్మి పథకం అమలు చేస్తుంది. ఈ పథకం వల్ల సంస్థకు నష్టం వస్తుందనే ప్రచారం ఉన్నా ప్రాచుర్యం పొందింది. ఈ క్రమంలో సంస్థ వివిధ మార్గాల్లో ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. అందులోభాగంగా పార్సిళ్లను హోమ్ డెలివరీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అలాగే వివిధ ప్రాంతాల నుంచి రాత్రి సమయంలో నగరానికి చేరుకునే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి సమస్యలు ఎదుర్కొనే వారు.. 040 69440000, టోల్ ఫ్రీ నెంబర్ 8008432929, 040-30102829 నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు. ఇలా ఫిర్యాదు చేయడం వల్ల ఆ యా మార్గాల్లో రాత్రి వేళ్లలో బస్సుల సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తామని వివరిస్తున్నారు.

## అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

**మొదటిపేజీ తరువాయి..** అవకాశం ఉంటుంది. రాబోయే రోజుల్లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టనున్న విషయం తెలిసిందే. ఇందులో కీలకమైన మిషన్ గగన్‌యాన్. ఇందులో మిషన్‌లో తొలిసారిగా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపబోతున్నది. ఈ పరిస్థితుల్లో అనలాగ్ మిషన్ కీలకంగా మారనున్నది. రాబోయే కాలంలో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. లద్దాఖ్‌లోని వాతావరణ పరిస్థితులు కొంత వరకు చంద్రుడు, మార్స్ పరిస్థితులను పోలి ఉంటాయి. చల్లని, పొడి వాతావరణం, ఎక్కువ ఎత్తు ఉండడంతో ఇక్కడి నుంచి దీర్ఘకాలిక అంతరిక్ష మిషన్ల కోసం సన్నాహాలకు ఉపయుక్తంగా ఉండనున్నది. అనలాగ్ మిషన్‌లో పాల్గొనేవారంతా ఇతర గ్రహాలు, స్పేస్‌షిప్‌ల్లో ఉండే పరిస్థితులు అనుభవిస్తారు. భవిష్యత్‌లో ఇక్కడే అంతరిక్ష యాత్రకు సిద్ధం కానున్నారు. నిర్వహణ, మానసిక స్థితిని సైతం శాస్త్రవేత్తలు పర్యవేక్షించనున్నారు.

## భారత్‌లో మరో నాలుగు స్టోర్లు

**మొదటిపేజీ తరువాయి..** ఐఫోన్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని త్వరలోనే మరో నాలుగు స్టోర్లను ప్రారంభించనున్నట్లు సంస్థ సీఈవో టిమ్ కుక్ తాజాగా ప్రకటించారు. 'మొదటి త్రైమాసికంలో రెండు కొత్త స్టోర్‌లను ప్రారంభించాం. ఢిల్లీ, ముంబైలో ఈ అవుట్‌లెట్లను ఏర్పాటు చేశాం. త్వరలోనే భారత్ కస్టమర్లకు నాలుగు కొత్త స్టోర్‌లను తీసుకురాబోతున్నాం' అని యాపిల్ సీసీవో వెల్లడించారు. కాగా, కొత్త స్టోర్లను ఏయే నగరాల్లో ప్రారంభిస్తారన్న విషయాన్ని మాత్రం టిమ్ కుక్ వెల్లడించలేదు. అయితే, పుణె, బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబైలలో కొత్త స్టోర్లను నెలకొల్పనున్నట్లు యాపిల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డియర్‌డ్రి ఓ'బ్రియాన్ ఇటీవలే తెలిపిన విషయం తెలిసిందే. ఇక ప్రస్తుతం భారత్‌లో రెండు యాపిల్ స్టోర్లు మాత్రమే ఉన్న విషయం తెలిసిందే. ఒకటి ముంబైలోని బీకేసీలో ఉండగా.. మరొకటి ఢిల్లీలోని సాకేత్‌లో ఉంది. వీటిని 2023లో యాపిల్ అందుబాటులోకి తెచ్చింది. మరోవైపు సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసిక ఫలితాలను యాపిల్ తాజాగా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఐఫోన్ విక్రయాలు భారీగా పెరిగి ప్రపంచ రికార్డులను నెలకొల్పినట్లు సీఈవో టిమ్ కుక్ ఈ సందర్భంగా తెలిపారు. కంపెనీ రెవెన్యూ గతంలో కంటే 6 శాతం పెరిగి 94.9 బిలియన్ డాలర్లు అంటే రూ.7.9 లక్షల కోట్లుకు చేరినట్లు తెలిపారు. 'యాపిల్ తాజా త్రైమాసిక ఫలితాల్లో రికార్డు స్థాయిలో ఆదాయాన్ని నమోదు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా భారీగా ఐఫోన్ అమ్మకాలు జరిగాయి. యూఎస్, యూరప్, బ్రెజిల్, మెక్సికో, ఫ్రాన్స్, బ్రిటన్, కొరియా సహా పలు దేశాల్లో రికార్డు స్థాయిలో ఆదాయం అర్జించింది. ప్రత్యేకించి భారతదేశంలో యాపిల్ ఐఫోన్ సేల్స్ గరిష్ఠాలను చేరుకున్నాయి. భారత్ నుంచి వచ్చే ఆదాయం సరికొత్త రికార్డును నెలకొల్పింది' అని టిమ్ కుక్ వెల్లడించారు.

## మహారాష్ట్రలో ఎలాంటి గ్యారంటీలను అమలు చేయడం లేదు

**మొదటిపేజీ తరువాయి..** లేదంటే రాష్ట్రం దివాలా పరిస్థితికి చేరుతుందని వ్యాఖ్యానించారు. విలేకరులతో ఖర్గే మాట్లాడుతూ.. 'త్వరలో జరగబోయే మహారాష్ట్ర ఎన్నికల్లో 5, 6, 10, 20 ఇలా ఏ ఒక్క హామీలను ప్రకటించడం లేదు. బడ్జెట్ ఆధారంగా హామీలు ప్రకటించాలి. లేదంటే రాష్ట్రం దివాలా పరిస్థితికి చేరుతుంది. ప్రణాళికా రహిత విధానం ఆర్థిక ఇబ్బందులకు దారి తీస్తుంది. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే.. భవిష్యత్తు తరాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. రోడ్లు వేసేందుకు కూడా డబ్బు లేకపోతే.. ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారు. ప్రభుత్వం విఫలమైతే భవిష్యత్తు తరానికి చెడ్డపేరు తప్ప మరొకటి మిగలదు' అంటూ ఎన్నికల హామీలపై ఖర్గే వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు పలు హామీలను ఇస్తున్న విషయం తెలిసిందే. కర్ణాటకలో ఐదు గ్యారంటీలతో, తెలంగాణలో ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చింది.

# ఉచితంగా ఇసుక ఇస్తున్న ఎన్డీయే

**మొదటిపేజీ తరువాయి..** నాకు తెలుసు. దీపం పథకం కింద సిలిండర్ ఇచ్చి మహిళల కష్టాలు తీర్చా. డ్వాక్రా సంఘాలకు మళ్లీ పూర్వ వైభవం తెస్తాం. మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మారుస్తాం అని అన్నారు.
64లక్షల మందికి పింఛను ఇస్తున్న ప్రభుత్వం మనదేనని గుర్తు చేశారు అన్ని రాష్ట్రాల కంటే మనమే ఎక్కువ పింఛను ఇస్తున్నాం అని అన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్నా పథకాలు అమలు చేస్తున్నాం. ప్రభుత్వం వద్ద డబ్బు లేదు.. ప్రజలకు అండగా ఉండాలనే మనసుంది. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు అండగా ఉన్నాం. పింఛను మొత్తాన్ని 3 నెలలకు ఒకసారి కూడా తీసుకోవచ్చన్నారు. పింఛను ఎవరు ఆపినా నిలదీయండి.. అది మీ హక్కు. పింఛను డబ్బును ఇంటి వద్దే గౌరవంగా ఇవ్వాలని ఆదేశించామని అన్నారు. ఇకపోతే అమరావతిని మళ్లీ పట్టాలపైకి ఎక్కించామని అన్నారు. అమరావతిని మళ్లీ గాడిలో పెట్టాం. కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించింది. విశాఖను ఆర్థిక రాజధాని చేస్తామన్న హామీని నిలబెట్టుకుంటామని చెప్పారు. పోలవరం కోసం రూ.990 కోట్లతో కొంత్త డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాం. ఫేజ్-1 కింద కేంద్రం రూ.12,500 కోట్లు ఇచ్చిందని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు రాజీలేని పోరాటం చేశారు. వైకాపా నేతలు ప్రజాస్వామ్య హద్దులు దాటి ఇబ్బంది పెట్టారు. బాధ్యతగల ప్రజాప్రతినిధిని.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టను, రాజకీయ కక్షసాధింపులకు పోను. నాయకుడు అంటే ప్రజల మనస్సుల్లో అభిమానం ఉండాలి. సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తిని నేను అని బాబు వివరించారు. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడతామని హామీ ఇచ్చాం. ఇప్పటికే రెండు.. మూడు సమావేశాలు జరిగాయి. కేంద్రం డబ్బులు కూడా ఇచ్చింది. రెండో ఫర్నేస్‌లో ఆపరేషన్ ప్రారంభమైంది. విశాఖ రైల్వే జోన్‌కు లైన్ క్లియర్ చేశాం. రేపో.. ఎల్లుండో భూమి పూజ చేస్తాం. టెక్కలి లేదా పలాసలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తాం. మూలపేటలో 10వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు డిసెంబరు లోపు ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు చేశాం. పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. అర్హులైన అందరికీ ఇళు ,, రేషన్‌కార్డులు, పింఛన్లు ఇస్తాం' అని చంద్రబాబు వివరించారు. ఒక్క అవకాశం అంటూ వచ్చి.. జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ధ్వజమెత్తారు. చంద్రబాబు ఇచ్చిన దీపం వెలుగులను వైకాపా ప్రభుత్వం ఆర్పేసిందన్నారు. ఉద్దానం సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సీఎం చంద్రబాబును కోరారు. ఉత్తరాంధ్ర యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తెచ్చి వలసలు అరికడతామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే అశోక్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇకపోతే పథకం శుక్రవారం ప్రారంభమైంది. దీపం 2.0లో భాగంగా ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం మండలంలోని ఈదుపురంలో లబ్దిదారులుకు ఉచిత గ్యాస్ సిలిండర్‌ను సీఎం చంద్రబాబు స్వయంగా అందజేశారు. అనంతరం లబ్దిదారుడి వంటింట్లోకి వెళ్లి సీఎం చంద్రబాబు గ్యాస్ స్టవ్ వెలిగించి.. టీ పెట్టారు. ఆ తర్వాత ఆ టీని పౌర సరఫరాల శాఖ మంత్రి నాందెడ్ల మనోహర్, కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో కలిసి సీఎం చంద్రబాబు తాగారు. మరోవైపు సీఎం చంద్రబాబు తన నివాసానికి వచ్చి స్వయంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంలో భాగంగా సిలిండర్ అందజేయడం పట్ల లబ్దిదారుడి కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది. మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను 4 నెలలకు ఒకటి చొప్పున లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఈ పథకాన్ని ప్రారంభించారు.

# మాది మంచి ప్రభుత్వమే.. కానీమెతక కాదు

**మొదటిపేజీ తరువాయి..** వచ్చాను.. ఇక్కడ స్వయంభుగా వెలసిన లక్ష్మినరసింహ స్వామిని ఎప్పుడు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటానని చెప్పారు. లక్ష్మి నరసింహస్వామి 14 ఏళ్ల పరీక్ష పెట్టాడు.. గతంలో ఎదురైన ఓటమితో జీవితం అంధకారం అయ్యింది.. అలాంటి సమయంలో జనసైనికులతో పాటు ధైర్యం ఇచ్చింది లక్ష్మీనరసింహస్వామి అని పవన్ కళ్యాణ్ అన్నారు. దీపం పథకం కేవలం వంటింట్లో వెలగడానికే కాదు.. పేదల ఆకలి తీర్చడానికి అని తెలిపారు. ఐఎస్ జగన్నాధపురం ఆలయానికి రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలన్నీ పక్కాగా అమలు చేస్తాం.. హామీలు అమలు చేయకపోతే జనసైనికుల ప్రేమ ఎంత బలంగా ఉంటుందో కోపం కూడా అంతే బలంగా ఉంటుందని చెప్పారు. పదవి వచ్చాక పదింతలు ఎక్కువగా కష్టపడే వ్యక్తిని అని అన్నారు. అభిమానులు సినిమా పేర్లు జపించడం కంటే భగవన్నామస్మరణ చేస్తే ఇంకా బాగుంటుంది.. సినిమాలో ఒక సరదా మాత్రమే.. సినిమాలు ఉండాలని అన్నారు. వైసీపీ చేసిన తప్పుడు విధానాల వల్ల వ్యవస్థ పాడయింది.. వైసీపీ ఓడి 11 సీట్లు మిగిలినా వాళ్ళ నోళ్లు మూతపడటం లేదు.. వైసీపీ నేతలకు చింత చచ్చినా పులుపు చావలేదు. వైసీపీకి 11సీట్లువచ్చినా విమర్శలు మానలేదు. మూడు నెలలుగా వైసీపీ నేతలకు నోరు ఎక్కువైంది. ఇది మంచి ప్రభుత్వమే కానీ, మెత్తని ప్రభుత్వం కాదు. మీకు యుద్ధమే కావాలనుకుంటే సిద్ధమే.. కానీ అభివృద్ధికి ఉపయోగపడే యుద్ధం కావాలి. ఆడబిడ్డలకు ఆపద కలిగించినా, చాలా తీవ్రంగా పరిగణిస్తాం. నేరాలు పెరిగాయి, శిక్షలు తగ్గాయి. పోలీసులకు డిజిటల్ క్రైమ్ యాక్ట తీసుకురాబోతున్నాం' అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. లక్ష్మి నరసింహ స్వామి సాక్షిగా చెబుతున్న భవిష్యత్తులో వైసీపీ వాళ్ల నోటి నుంచి ఇంకేమీ రాకుండా చేస్తామని పవన్ కళ్యాణ్ అన్నారు. ఇది మంచి ప్రభుత్వమే కానీ మెతక ప్రభుత్వం కాదని అన్నారు. వైసీపీ వాళ్ళకి యుద్ధమే కావాలంటే యుద్ధమే ఇస్తాం.. గొడవే కావాలంటే అభివృద్ధికి పాటుపడే గొడవ ఇస్తామని పేర్కొన్నారు. ఆడపిల్లల మాన, ప్రాణాలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా చూడటమే లక్ష్యమని తెలిపారు. సోషల్ మీడియాలో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని పవన్ సూచించారు. తాము ఎవరికీ అన్యాయంగా ఎదురు తిరగలేదు.. ఆడబిడ్డల గురించి, ఇంటి ఆడపడుచుల గురించి అసభ్యంగా మాట్లాడలేదని పవన్ కళ్యాణ్ అన్నారు. సనాతన ధర్మంపై పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మంపై రకరకాలుగా కొంతమంది మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ నేలపై అందరూ నివసిస్తున్నారని.. తాను అన్ని మతాలను గౌరవిస్తానని స్పష్టం చేశారు. మన సనాతన ధర్మాన్ని, హిందూ దేవాలయాలకు వెళ్లినపుడు కొన్ని విలువలు పాటించాలని సూచించారు. ఐయస్ జగన్నాధపురం లోనే మన సనాతన ధర్మం ప్రపంచానికి దిక్సూచిగా ఉండాలని దీక్ష చేపట్టానని గుర్తుచేశారు. సనాతన ధర్మం ఉంటే తప్ప.. ఈ దేశం నిలబడదని ఉద్ఘాటించారు. హైందవ ధర్మాన్ని, హిందూ ధర్మాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పడితే, సహించేది లేదని పవన్ కళ్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. సనాతన ధర్మ పరిరక్షణ విభాగాన్ని జనసేన పార్టీ తరపున ప్రారంభిస్తున్నామని తెలిపారు. 'నారసింహ వారాహి గణం' సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో ఏపీ, తెలంగాణాలో ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ఏపీ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు.. ప్రజా హక్కులను కాలరాస్తున్న సమయంలో ప్రజల వెంట కూటమి నాయకులు ఉన్నారని చెప్పారు. 'జగన్ ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు బాగా చేసి చూపిస్తున్నాం. డబ్బు దోచుకుని, దాచుకునే నేతల్లా మనం చేయడం లేదు . ఎర్ర కండువా వేసుకుని ఎదురొడ్డి నిలిస్తే ఈ ప్రభుత్వం వచ్చింది. ఈ విజయం మీది.. అన్నారు. 'ఏ పని అయినా అవుతుందో లేదో అధికారులతో చర్చించిన తర్వాత ప్రజలకు మాట ఇస్తాను. ప్రతీ ఏడాది నిరుద్యోగ యువతకు డీఎస్సీ విడుదల చేయాలని మంత్రివర్గ సమావేశంలో చర్చించాం అన్నారు. జగన్ సోదరి వైఎస్ షర్మిల ప్రాణాలకు రక్షణ కావాలని కూటమి ప్రభుత్వాన్ని కోరితే.. ఆమె అన్నలా కాకుండా మేము రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చాం. సంఘ విద్రోహ శక్తులు గొడవలు సృష్టిస్తే, మీరు గట్టిగా ఉండాలి. అవి కుల ఘర్షణలు అయినా, మత ఘర్షణలు అయినా పోరాడాలి. వైసీపీ పాలకులు దేశ సమగ్రతకు నష్టం కలిగించినా, మత , కుల ఘర్షణలు సృష్టిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. పాఠశాలలు, కాలేజీలు, హాస్టళ్లలో ఆడబిడ్డల సంరక్షణ బాధ్యతలు పాఠశాలల మేనేజ్‌మెంట్, ప్రిన్సిపాల్స్‌వే. వైసీపీ నేతలు ఆడబిడ్డలను విమర్శించి మాట్లాడిన ప్రతీ మాట రికార్డు అవుతుంది' అని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ' వైసీపీ నేతల మీద చర్యలు తీసుకునేటప్పుడు.. వారు రోడ్డెక్కితే, కాళ్లు చేతులు విరగొట్టి మూల కూర్చోబెడతాం. మొన్నటి ఎన్నికల్లో ఈవీఎంలు మోసం చేశాయని వైసీపీ నేతలు అంటున్నారు. వైసీపీకి 151 సీట్లు వచ్చినప్పుడు ఏమీ అనలేదు. వైసీపీకి 11 సీట్లు వస్తే మాత్రం ఈవీఎంలు మోసం చేశాయంటున్నారు. కొందరు పోలీసులు విధి నిర్వహణలో సీరియస్‌గా లేరు. సరిగ్గా పనిచేయడం లేదు. ఆ అంటే ఆ ప్రభుత్వంలో కేసులు పెట్టేవారు.. ధర్మబద్ధంగా మేము చెబుతుంటే పనిచేయడం లేదు. పోలీసులకు హనీమూన్ అయిపోయింది.. సరిగ్గా పనిచేయాలి. ఐయస్ జగన్నాధపురంలో మట్టిని విచ్చలవిడిగా తవ్వేశారు.. దానిపై అధికారులను నివేదిక అడిగాను' అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత

**మొదటిపేజీ తరువాయి..** పార్టీ అధ్యక్షులు పాదయాత్రలు చేస్తున్నారు, మీరెప్పుడు చేస్తారని అడిగారు. దీనికి స్పందించిన కేటీఆర్ ఖచ్చితంగా తన పాదయాత్ర ఉంటుందని వెల్లడించారు. దాదాపు గంటన్నపాటు సాగిన ఈ సంభాషణలో కేటీఆర్ అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. కాంగ్రెస్ పాలన తెలంగాణకు ఒక శాపంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ఉద్దేశం ఏమాత్రం లేదు. అందుకే అబద్దాలు, అసత్యాల మీద సమయం గడుపుతూ ప్రజలను మోసం చేస్తున్నది. గత పది నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక్క మంచి కూడా గుర్తుకు రావడం లేదు. అబద్ధపు హామీల మీద ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నుంచి ఇంతకంటే గొప్ప పరిపాలన ఆశించలేం. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ వేధింపులను ప్రారంభించింది. అయితే వీటికి భయపడేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. సన్నవడ్లకు కూడా బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీ బోగస్‌గా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి మద్దతు ధర లేక రైతుబంధు లేక నష్టపోతున్న రైతన్నల తరఫున పోరాడుతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పాలన ఫ్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ డీల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. నాలుగేండ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం పోవడం ఖాయమని కేటీఆర్ అన్నారు. అయితే కొత్త ప్రభుత్వానికి ప్రస్తుత సర్కార్ చేసిన నష్టం నుంచి తెరుకొని ముందుకు తీసుకుపోవడం అతిపెద్ద సవాలుగా మారుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక ప్రగతి పూర్తిగా పతనమైందని చెప్పారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం వెనక్కి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆదాయ వనరులు నుంచి మొదలు వ్యవసాయ రంగం, అన్ని రంగాలు తిరోగమనంలో ఉన్నాయన్నారు. నిరుద్యోగిత పెరిగిందన్నారు. తెలంగాణ నుంచి అనేక కంపెనీలు వెనక్కి వెళ్లిపోతున్నాయని చెప్పారు. ఈ అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రణాళికలు ఉన్నాయో ఎవరికీ తెలియడం లేదన్నారు. కాంగ్రెస్ పాలన వలన జరుగుతున్న నష్టాన్ని పూడ్చుకోవడం అప్పుడప్పుడే సాధ్యం కాదు అన్నారు. కాంగ్రెస్ దళారీ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని కేటీఆర్ ఆరోపించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవడం, పంట కొనుగోళ్లపై ఆయన స్పందించారు. వానాకాలం వరికోతలు సాగుతున్నప్పటికీ.. రైతుబంధు, రైతుభరోసా ఊసే లేదని ఆక్షేపించారు. కనీసం పంట కొనుగోలు చేయడం లేదని.. దీంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అకాల వర్షాలకు చాలాచోట్ల కల్లాల్లో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసిందని పేర్కొన్నారు. ఈ సీజన్లో 91 లక్షల 28 వేల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి.. అక్టోబర్ 28 వరకు 913 మంది రైతుల నుంచి కేవలం 7,629 టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారని తెలిపారు. 'రైతన్న అంటే ఎంత నిర్లక్ష్యమో చూడండి' అని వ్యాఖ్యానించారు. దళారులతో కుమ్మక్కైన కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయడం లేదని.. ఇప్పటివరకు పూర్తిస్థాయిలో మిల్లుల కేటాయింపు జరగలేదని కేటీఆర్ విమర్శించారు. సేకరించిన ధాన్యాన్ని ఏ మిల్లుకు పంపాలో తెలియక ఐకేపీ కేంద్రాల్లోను కొనుగోలు ప్రక్రియ నిలిచిందన్నారు. కనీసం పండించిన చేసిన పంటను కొనుగోలు కూడా చేయడం లేదని.. ఫలితంగా రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు చాలా చోట్ల కల్లాలలో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసి ముద్దయ్యిందని పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 91.28 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామన్నారని.. అక్టోబర్‌లో నెలలో 8.16 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని పౌరసరఫరాల శాఖ లక్ష్యంగా పెట్టుకుందని గుర్తు చేశారు. అక్టోబర్ 28 నాటికి వరకు 913 మంది రైతుల నుంచి కేవలం 7,629 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని.. దాన్ని బట్టి రైతన్న అంటే ఎంత నిర్లక్ష్యమో ప్రజలు చూడాలన్నారు. దళారులతో కుమ్మక్కు అయిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం లేదని.. నేటి వరకు పూర్తి స్థాయిలో మిల్లుల కేటాయింపు జరగనేలేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని ఏ మిల్లుకు పంపాలో తెలియక.. ప్రారంభించిన ఐకేపీ కేంద్రాల్లోను కొనుగోలు ప్రక్రియ నిలిచిందన్నారు. రైతులు కల్లాల్లో కన్నీళ్లు పెడుతుంటే... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం డైవర్షన్ పాలిటిక్స్‌లో బిజిబిజీగా ఉన్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు శాపంగా మారిందని ఆయన అన్నారు. ప్రస్తుత పాలన ఫ్రం దిల్లీ, టూ దిల్లీ, ఫర్ దిల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో జరిగిన పతనం నుంచి తెలంగాణ కోలుకోవడం అసాధ్యమని చెప్పారు. ప్రజలపక్షాన కొట్లాడటమే ప్రస్తుతం తమముందున్న బాధ్యత అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో భారాస తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. 'పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున కచ్చితంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృతస్థాయి పాదయాత్ర నిర్వహిస్తానని అన్నారు. కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు. పార్టీకి మార్గదర్శనం చేస్తున్నారు. పార్టీ నేతలపై వేధింపులు,అక్రమ కేసులు పెడుతున్న పోలీసులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. మా సోషల్ మీడియా వారియర్లు అద్భుతంగా పని చేస్తున్నారని కేటీఆర్ తెలిపారు. తాము అధికారంలో ఉన్న పదేండ్లలో ఏనాడూ ఇతరుల కుటుంబ సభ్యులను రాజకీయ అంశాల్లోకి లాగలేదు.

## ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 1 (అక్షరంన్యూస్)

దీపావళి పర్వదిన%శీ% రోజు ఇల్లందు ఎమ్మెల్యే కోర%శీ% కనకయ్యను ఇల్లందు క్యాంపు కార్యాలయంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం పాత్రికేయుల ఇష్టా గోష్టి లో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ

ప్రతి పేదవాడు రేషన్ కార్డు ఇండ్లు లేకుండా ఉండకూడదు అనే సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం దీపావళి పండుగ తర్వాత ఇంటింటి సర్వే జరిపించి అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇండ్ల కార్యక్రమం చేపట్టబోతుందని, ఎమ్మెల్యేను ప్రత్యేకంగా కలవడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ చేపట్టే కార్యక్రమం నిజమైన దీపావళిగా గుర్తించబడుతుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను చూచి సహించలేని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని, కుటుంబ పాలన తో ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని, ఏ రాజకీయ నాయకులు మాటలను కూడా లెక్కచేయకుండా

, కనీసం ఒక మంత్రి అనే వ్యక్తికి గాని, తెలంగాణ పోరాటంలో తన వెంట తిరిగి సహచరులకు గాని కనీసం మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకుండా చేసినవారు ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కామేపల్లి మండలంలోనే కాకుండా ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కేవలం కోరం కనకయ్య తోనే సాధ్యపడిందని, తెలిపారు.ఈ కార్యక్రమంలో గుగులోతు రవి, భూక్యా నాగేంద్రబాబు శీలం పుల్లయ్య, పాటిబండ్ల ప్రసాదు, మేకల మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం..

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 1 (అక్షరంన్యూస్)

తల్లాడ విద్యుత్ సబ్స్టేషన్ లో మరమ్మతుల దృష్ట్యా అంతరాయం కలుగుతుందని

తల్లాడ విద్యుత్ శాఖ మండల అధికారి రాయల ప్రసాద్ విలేకరులకు తెలిపారు.

శనివారం తల్లాడ టౌన్ ఫీడర్ లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం సమయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని తెలిపారు.తల్లాడ, నారాయణపురం , మల్లారం గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని సబ్ స్టేషన్ పరిధిలోని వినియోదారులు సహకరించాలని ఏఈ రాయల ప్రసాద్ కోరారు.

## బాల్య వివాహాలు జరగకుండా అరికట్టాలి..



పారా లీగల్ వాలంటరీ గొల్లమందల పద్మ

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 1 (అక్షరంన్యూస్)

జిల్లా న్యాయ సేవధికారి సంస్థ ఖమ్మం వారి ఆదేశాలు మేరకు తల్లాడ మండల

నారాయణపురం గ్రామం ప్రాథమిక పాఠశాలలోపారా లీగల్ వాలంటరీ గొల్లమందల పద్మ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకి ఎవర్నస్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం సరోజినీ మాట్లాడుతూ విద్య హక్కు చట్టం 2009 విద్య ప్రాముఖ్యత తెలియక పోవటం వల్ల ఆడపిల్లలను చదువుకి దూరంగా ఉంచుతున్నారు. ఈ కారణంగా బాలలు తమ హక్కులను ప్రభుత్వ పథకాలను విద్య వల్ల కలిగే ప్రయోజనాలను పొందలేకపోతున్నారు .పారా లీగల్ వాలంటరీ గొల్లమందల పద్మ మాట్లాడుతూ పిల్లలు తమ గ్రామంలోని పిల్లలు బడికి వెళ్లేలా చూడాలి పాఠశాలలో సక్రమంగా నడిపేలా నిఘా పెట్టాలి 1089 చావలను వినియోగించుకుని గ్రామంలోని బడి ఈడు పిల్లలు బడిబైటా ఉండకుండా బాధ్యత వహించాలి, బాల కార్మికుల నిషేధం నియంత్రణ చట్టం,లైంగిక నేరాల నుండి బాలల రక్షణ చట్టం ,పిల్లల్లో అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులకు కఠిన శిక్షలు విధించి పిల్లలపై లైంగిక దాడి అశేషుల చిత్రీకరణ మొదలగు వాటిలో ఆయా నేరాల స్వభావాన్ని బట్టి 3 నుండి 7 సంవత్సరాలు జైలు శిక్ష లేదా జీవిత ఖైదీ విధించే అవకాశం కలదు,బాల్య వివాహాలు జరగకుండా చూడాలి అనిఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు , అంగన్వాడి టీచర్ ఎన్.. ప్రమీల ఆయా గౌస్య తదితరులు పాల్గొన్నారు.

## ‘హరి హర వీరమల్లు’కి పోటీగా..మోహన్ లాల్ సినిమా..

**మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ నటించిన ‘లూసిఫర్’ చిత్రం 2019లో విడుదలై బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించింది. ఈ చిత్రం తెలుగులో మెగాస్టార్ చిరంజీవి ‘గాడ్ ఫాదర్’ పేరుతో రీమేక్ కూడా చేశారు. ప్రస్తుతం ‘లూసిఫర్’ చిత్రానికి సీక్వెల్‌గా ‘L2 ఎంపురాన్’ రూపొందుతోన్న సంగతి తెలిసిందే. ‘L2 ఎంపురాన్’ రిలీజ్ డేట్‌ని తాజాగా మేకర్స్ ప్రకటించారు. ‘హరి హర వీరమల్లు’ చిత్రంతో ఈ సినిమా పోటీ పడుతోంది. దీపావళి స్పెషల్‌గా ఈ మూవీ రిలీజ్ డేట్‌ని మేకర్స్ అనౌన్స్ చేశారు. మేకర్స్ ప్రకటించిన రిలీజ్ డేట్ ప్రకారం.. ‘L2 ఎంపురాన్’ చిత్రం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ‘హరి హర వీరమల్లు’ చిత్రానికి పోటీగా దిగబోతోంది. ఆ వివరాల్లోకి వెళితే..**

‘హరి హర వీరమల్లు’ చిత్రం మార్చి 28న విడుదల అని మేకర్స్ అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సినిమా విడుదలకు ఒక రోజు ముందే అంటే మార్చి 27నే మోహన్ లాల్ ‘%ూ%2 ఎంపురాన్’ చిత్రం తెలుగు, మలయాళం, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో రిలీజ్ కానుందని తెలుపుతూ మేకర్స్ అధికారికంగా ఓ పోస్టర్‌ని విడుదల చేశారు. మోహన్ లాల్ కూడా ట్విట్టర్ వేదికగా ఈ పోస్టర్‌ని షేర్ చేశారు. దీంతో పవన్ కళ్యాణ్ చిత్రానికి పోటీగా మోహన్ లాల్ చిత్రం అంటూ అప్పుడు వార్తలు మొదలయ్యాయి. ‘L2 ఎంపురాన్’ చిత్ర విషయానికి వస్తే.. స్టార్ హీరోలతో భారీ బడ్జెట్ చిత్రాలను నిర్మించే నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ని నిర్మిస్తోంది. మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఈ చిత్రంలో సౌత్ స్టార్‌లు నటిస్తున్నారు. తొలి భాగం హిట్ కావటంతో సినిమాపై ఎలాంటి అంచనాలున్నాయో ముందుగానే అంచనా వేసిన మేకర్స్ ఎక్స్‌పెక్టేషన్స్‌ను మించేలా సినిమాను నిర్మిస్తున్నారు. మోహన్ లాల్, వెర్సటైల్ యాక్టర్, డైరెక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కాంబినేషన్‌లో రానున్న మూడో చిత్రం కావటంతో అభిమానుల్లో అంచనాలు ఆకాశన్నంటుతున్నాయి.

# పత్తి రైతులకు తప్పని తిప్పలు..

- 12 శాతం మించితే కొనుగోలు చేయని సిసిఐ
- గత్యంతరం లేక తక్కువ దొరికే ప్రైవేటు వ్యాపారులకు విక్రయం..
- గిట్టుబాటు కావడం లేదు అంటున్న అన్నదాత..
- సీసీఐ కనికరం చూపట్లే..
- తేమశాతంతో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలి..
- చామకూరి సునీల్ కుమార్ డిమాండ్...



ఖమ్మం/తల్లాడ నవంబర్ 1 (అక్షరంన్యూస్)

తిరుమలాయపాలెం :దగపడ్డ రైతన్న పత్తి రైతు

పరిస్థితి అగమ్య గోచరంగా మారండి ఆగస్టు సెప్టెంబర్ నెలలో కురిసిన వర్షాలకు పూత కాత రాలి దిగుబడి తగ్గింది కనీసం పత్తి పంటకు మంచి ధర ఉంటే పెట్టిన పెట్టుబడిన వస్తుందని ఆశించిన రైతులకు నిరాశ ఎదురయింది మార్కెట్ యార్డ్ లో పత్తి తీసుకు వచ్చిన రైతులకు తీవ్ర ఇబ్బందులు తప్పట్లేదు ప్రైవేటు వ్యాపారులు సిండికేట్ గా మారి రైతన్నల నోట్లో మట్టి కొడుతున్నారు

### పెట్టిన పెట్టుబడి సైతం రావలేదని దీనస్థితిలో...

పంట విక్రయించిన తర్వాత కనీసం పెట్టిన పెట్టుబడులు సైతం చేతికి రావడం లేదని రైతుల ఆందోళన చెందుతున్నారు తేమ కొర్రీలతో తమ పంటను ప్రభుత్వ రంగ సంస్థలు కొనుగోలు చేయకపోగా ప్రవేటు వ్యాపారాలు అడ్డగోలుగా దోచుకుంటున్నారు సీసీఐ అధికారులు సైతం తమపై కఠినంగా వ్యవహరిస్తున్నారు

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాలలో సరియైన మద్దతు ధర లేక పత్తి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారని పిండిప్రోలు గ్రామానికి చెందిన రైతులు చామకూరి సునీల్ ఆవేదన వ్యక్తం చేశారు శుక్రవారం పిండిప్రోలు గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ సిసిఐ మార్కెట్ ద్వారా అమ్ముకుందామంటే తేమశాతం పేరుతో రైతులను దగా చేస్తున్న మిల్లర్లు ఇప్పుడున్న ప్రస్తుత పరిస్థితుల్లో 12% తేమ వస్తేనే పత్తికి మద్దతు ధర ఇస్తామంటున్న మిల్లర్లు కానీ 12% రావాలంటే ఇప్పుడున్న వాతావరణ పరిస్థితుల్లో రాదు కానీ మిల్లర్లు మాత్రం వ్యాపారస్తులుగానే త్యామశాతాన్ని పరిగణలు తీసుకొని పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుంది కానీ రైతులు ఆ విధంగా అమ్ముకోవాలంటే ఒక క్వింటాకు వచ్చేసి 4000 వచ్చే పరిస్థితి లేదు మరి రైతు కు ఏ విధమైన గిట్టుబాట్లు ధర వస్తుంది ఎక్కడ అమ్ముకుంటే గిట్టు ద్వారా గిట్టుబాటు ధర వస్తుంది రైతులు అయోమయంలో పడిపోయిన పరిస్థితి ఒక తిరుమలాయపాలెం మండలం అనే కాదు ప్రతి మండలంలోని ప్రతి గ్రామంలోనూ ఇదే పరిస్థితి ఇప్పుడున్న పత్తిని అమ్మాలంటే తేమ శాతం 18 నుంచి 22 శాతం వరకు వస్తుంది. ఆ 22 శాతం వస్తే రైతుకు 4500 నుంచి 5000 మాత్రమే వస్తుంది ఆ నాలుగున్నర 5000 రైతుకు ఇంటికి తీసుకొచ్చి కూలీలకు ఇవ్వటం తప్ప తనకు మిగిలేదేం లేదని రైతులు వాపోతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరియైన మద్దతు ద్వారా ధరను అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు పత్తిని మొదటి నుంచి విత్తన దశ నుంచి విత్తనాలు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి రైతు మోసపోయినాడు వర్షాభావన పరిస్థితుల వల్ల బతికున్న చేలు కూడా ఇప్పుడు ఒక పంటకే పరిమితమై చేలు ఎండిపోవడం జరిగింది వచ్చిన పంటను అమ్ముకుందామంటే కూడా సరైన గిట్టుబాటు ధర లేక అమ్మే పరిస్థితి లేక రైతు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు ప్రభుత్వం వారు స్పందించి రైతుకు సరైన మద్దతు ద్వారా పత్తిని కొనుగోలు చేసి అమ్మకాలు కొనుగోలు నిర్వహించాలని రైతులు కోరుకుంటున్నారు ఈ సమావేశంలో పిండిప్రోలు రైతులు గంధసిరి ఉపేందర్ నాగేశ్వరరావు సొంటి రాములు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం పరమ పవిత్రం..







### కార్తీక మాసం విశిష్టత..

ఖమ్మం/ వైరా నవంబర్ 1 (అక్షరంన్యూస్)

కార్తీక మాసం అన్ని మాసాలలోకెల్లా అత్యంత పవిత్రమైన మాసం కార్తీక మాసం తెలుగు సంవత్సరంలో వచ్చే ఎనిమిదో మాసం ఇది చంద్రుడు కృత్రిక నక్షత్రం ఉండటం ఈ మాసానికి కార్తీక మాసం అనే పేరు వచ్చింది పరమేశ్వరుడికి అత్యంత ప్రీతికరమైన మాసం ఇది ఈ నెల రోజు లు శివారాధన చేస్తూ కార్తీక్ సోమవారాలు ఉపవాసాలు ఆచరిస్తూ ఆ బోలా శంకరుడు అనుగ్రహం పొందడం కోసం ప్రయత్నిస్తారు ఈ ఏడాది కార్తీక మాసం ఈరోజు నుండే ప్రారంభమవుతుంది అత్యంత మహా మాన్వితమైన మాసం ఇది పూజలు వ్రతాలు ఉపవాసాలు వనభోజనాలతో ఈ మాసం మొత్తం భక్తి పారవశ్యంతో మునిగిపోతుంది.ఈ మాసంలో శివలింగానికి బిల్వ దళాలతో అర్చన చేయడం వల్ల స్వర్గలోక ప్రాప్తి కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి కూడా చాలా విశిష్టత ఉంటుంది ఈరోజు పవిత్ర నది స్నానం ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు పున్నమి వెలుగుల్లో కార్తీక్ దీపాలను వెలిగిస్తారు వాటిని పారే నీటిలో లేదా చెరువులో విడిచిపెడతారు ఇక సోమవారాలు అత్యంత విశిష్టమైనవిగా పిలుస్తారు శివాలయానికి వెళ్లి పూజలు చేసిన వారికి దోషాలు తొలగిపోతాయని ఈతి బాధలు ఉండవని నమ్ముతారు శివారాధన ప్రదోషకాలంలో చేసే శివారాధనకు విశేషమైన ప్రాముఖ్యత ఉంటుంది అలాగే కార్తీక మాసంలో చేసే దీపారాధన చాలా మహిమ కలిగినది సాయంత్రం వేళ భక్తులు గుడికి వెళ్లి దీపారాధన చేస్తారు ఇలా చేయడం వల్ల జన్మజన్మల పాపాలు తొలగిపోతాయి కొంతమంది కార్తీక మాసంలో సోమవారం నాడు 365 ఒత్తులతో దీపం వెలిగించి శివుడిని దర్శించుకుంటారు’ మాంసాహార నిషిద్ధం కార్తీక్ మాసంలో భక్తులు మాంసాహారానికి దూరంగా ఉంటారు ఉల్లి వెల్లులి అంటే వాటిని కూడా దూరం పెడతారు. ఈ మాసం మొత్తం కేవలం పూజలు వ్రతాలు నోములు జరుపుకునేందుకే విశిష్టమైనది కార్తీక పురాణం చదివిన వారికి విన్నవారికి ఏడేడు జన్మల పుణ్యఫలం దక్కుతుందని వివాహిత స్త్రీలకు వైధవ్యం రాదని నమ్ముతారు ఉసిరి పూజ కార్తీక మాసంలో తప్పనిసరిగా ఉసిరి చెట్టుకు పూజ చేస్తారు ఉసిరి లక్ష్మీదేవికి ఎంతో ఇష్టమైన నివాసం గా పేర్కొంటారు. అందుకే ఉసిరి చెట్ల కింద భోజనం చేయడం చేస్తారు వీటిని వనభోజనాలు అంటారు అలాగే ఉసిరి చెట్టు కింద దీపం వెలిగిస్తారు అయ్యప్ప దీక్ష కార్తీక మాసం తొలి రోజు నుంచి అయ్యప్ప దీక్షలో ప్రారంభమవుతాయి 41 రోజులు పాటు భక్తులు మండల పూజ దీక్ష చేపడతారు. ఈ సమయంలో భక్తులు కఠినమైన నియమాలు ఆచరిస్తూ ఉపవాసం పాటిస్తారు నలుపు రంగు దుస్తులు ధరించి భక్తులు నిత్యం పూజలు భజనలు పాల్గొంటారు. మకర సంక్రాంతి రోజు మకర జ్యోతి దర్శనం చేసుకుని భక్తులు పునీతులు అవుతారు.

# ప్రతిష్టాత్మకంగా మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు !



హైదరాబాద్, నవంబర్1 (అక్షరంన్యూస్)

ఈ నెలలోనే పలు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగబోతున్నాయి. అలాగే యూపి, పంజాబ్, వయనాడ్‌లలో ఉప ఎన్నికలు కూడా ఉన్నాయి. ఓ రకంగ చెప్పాలంటే హర్యానా, కాశ్మీర్ ఎన్నికల తరవాత జరుగుతున్న ఈ ఎన్నికలు మోడీకి, రాహుల్‌కు పరీక్ష లాంటివి. అలాగే మహారాష్ట్రలో కూడా ఎన్నికలు బిజెపి కూటమికి సవాల్‌గానే చూడాలి. కాంగ్రెస్ కూటమి అక్కడ బలంగానే ఉంది. ఇకపోతే జార్ఖండ్‌లో కూడా బిజెపి ఎత్తులు వేసి హేమంత్ సోరెన్‌ను ముప్పుతిప్పలు పెట్టింది. కేసుల్లో జైలుకు తోసింది. తిరిగి బయటకు వచ్చాక కూడా స్థిరంగా పాలన చేసుకునే పరిస్థితి లేదు. ఈ నెల 20న మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరగ నున్నాయి. ఆ రాష్ట్ర ప్రజలే కాదు, యావద్దేశ జనులూ ఈఎన్నికల ఫలితాలు ఎలా ఉండనున్నాయనే ఉత్కంఠతో ఉన్నారు. మహారాష్ట్రలోను, విశాల భాతదేశంలోను ప్రజలంతా ఇక్కడి ఎన్నికలపై ఆసక్తిగా చూస్తున్నారు. 'లడ్కీ బహిన్' పేరుతో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం సరికొత్తగా అమలు పరుస్తున్న 'సంక్షేమ' పథకం గట్టెక్కిస్తుందని నమ్మకంగా ఉన్నారు. సంవత్సరాదాయం రూ. రెండున్నర లక్షల కంటే తక్కువగా ఉన్న ప్రతి కుటుంబానికి నెలా నెలా ఆ కుటుంబ గృహిణికి రూ.1500 బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు ఈ ఉదార ఆర్థిక హాయమే చర్చనీయాంశంగా ఉన్నది. అయితే అది ఒక నిర్ణాయకమైన రాజకీయ ప్రశ్నను కూడా లేవనెత్తుతున్నది. తెలంగాణలో కూడా ఎన్నికల ముందు రెండున్నర వేలు ఆడిబడ్డ ఖాతాలో వేస్తామని ఇలాంటి హామీనే ఇచ్చారు. రాష్ట్రాల్లో లేదా కేంద్రం లో మరోమారు అధికారం కోసం ఎన్నికల ముందు ఇలాంటి హామీలు ఇవ్వడం అన్నది సర్వసాధారణంగా మారింది. ఓ రకంగా చెప్పాలంటే క్విడ్‌ప్రోకో లాంటిదే. తాయిలాలు ప్రకటించడం...ఎన్నికల్లో గెలవడం అన్నది కొత్త పరిభాషగా మారింది. బిజెపి కూడా ఇదే కోవలో ప్రయాణం చేస్తోంది. పేదలకు లేదా మహిళలు, లేదా బడుగు బలహీన వర్గాల ఓట్లను గంపగుత్తగా దక్కించుకునేందుకు ఇలాంటి ఎత్తుగడలు వేస్తున్నారు. నగదు సహాయం పేరిట లంచాలు ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. ఓటర్లకు ప్రత్యక్ష నగదు చెల్లింపులు చేయడం అన్నది ఎన్నికల్లో జరుగుతూనే ఉంది. ఈ క్రమంలోనే మహారాష్ట్ర ఎన్నికల్లో ఏక్‌నాథ్ షిండే తన అధికారం నిలుపుకునేందుకు లడ్కీ బహిన్ పథకం తీసుకుని వచ్చారు. ఇలా ఆర్థిక సహాయం అందించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం నెలకు ఇంచుమించు రూ.3700 కోట్లు వెచ్చించనున్నది. వార్షికంగా రూ.46 వేల కోట్ల భారం ఆ రాష్ట్ర ప్రభుత్వంపై పడనున్నది. మహారాష్ట్ర ప్రభుత్వ రుణభారం ఇప్పటికే రూ.7.8 లక్షల కోట్లుగా ఉన్నదని అంచనా. ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అగాఢీని చిత్తుచేసేందుకు ఉద్దేశించిన తెలివైన రాజకీయంగా దీనిని చెప్పుకోవాలి.

మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో పాలక మహాయుతి కూటమి రాష్ట్రంలోని 48 ఎంపి సీట్లలో కేవలం 17ను మాత్రమే గెలుచుకోగలిగింది. ఈ కారణంగా ఓటర్ల బృందాలను ఆకట్టుకునే క్రమంలో లడ్కీ బహిన్ పథకాన్ని ఏక్‌నాథ్ షిండే ప్రకటించారు. మహిళలు, యువత లక్ష్యంగా లడ్కీ బహిన్, నిరుద్యోగ యువతకు 'లడ్కా భావు' పేరిట నగదు సహాయం చేసేందుకు షిండే సర్కార్ నిర్ణయించింది. లోక్‌సభ ఎన్నికలలో ప్రతిపక్ష ఇండియా కూటమి రాజ్యాంగం ప్రమాదంలో పడిందన్న నినాదంతో బిజెపిని ముచ్చెమటలు పోయించింది. ఈ ప్రమాదం నుంచి తప్పించుకునే క్రమంలో ఇప్పుడు షిండే ప్రభుత్వం నగదు ఆధారిత పథకాలను శాసనసభ ఎన్నికల ప్రధాన ప్రచారాంశంగా చేయడం గమనార్హం. ఇక జార్ఖండ్‌లోనూ ఇండియా కూటమి బాగానే పనిచేస్తోంది. ఇక్కడ సంక్షేమ పథకాల వైపు మొగ్గుతారా? సానుభూతి అంశాలకు పీటవేస్తారా? అన్నది జార్ఖండ్ ఓటర్ల మనోభావాల మీద గెలుపోటములు ఆధారపడ్డాయి. ఇద్దరి అమ్ముల పొదిలోనూ ఈ రెండంశాల విడివిడి అస్త్రాలున్నాయి.


18–50 ఏళ్ల మధ్య వయస్కులైన ప్రతి మహిళకు నెలనెలా వెయ్యి రూపాయలిచ్చే 'మయ్యా సమ్మాన్ యోజన' తో 53 లక్షల మంది లబ్దిదారులు ప్రయోజనం పొందుతున్నారు. దీంతోపాటు 200 యూనిట్లలోపు విద్యుత్ బిల్లుల మాఫీ వల్ల 40 లక్షల కుటంబాలు, వ్యవసాయ రుణాల మాఫీ వల్ల 1.7 లక్షల కుటుంబాలు తమకు సానుకూలంగా ఉన్నారని, వారే ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకుంటారని జెఎంఎం, 'ఇండియా' నమ్మకంతో ఉంది. దీనికి ధీటుగా బిజెపి కూడా తాయిలాలను ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు కనీస నెలసరి ఆదాయం అందించడం, ఉచిత వంటగ్యాస్, ఉద్యోగ కల్పన, నిరుద్యోగ భృతి, గృహ సదుపాయం.. 'పాంచ్ ప్రాణ్' అమల్లోకి తెస్తామని బిజెపి ప్రచారం చేస్తోంది. ఇవికాకుండా.. బిజెపి ఆదివాసీ వ్యతిరేక పార్టీ అని, అందుకే ఎస్‌టిలకు ప్రాధాన్యత ఇవ్వకపోగా సిఎం హేమంత్ సోరెన్‌ను అక్రమంగా జైలుపాలు చేసిందని జెఎంఎం ప్రచారం ఉధృతం చేస్తోంది. సరిహద్దుల నుంచి వచ్చే బంగ్లాదేశ్ చొరబాటుదారుల వల్ల స్థానిక ఆదివాసీల ప్రయోజనాలకు తీవ్రభంగం వాటిల్లుతోందని, తాము అధికారంలోకి వస్తే ఈ పరిస్థితిని ఎన్‌ఆర్‌సి అమలుతో కట్టడిచేస్తామని బిజెపి చెబుతోంది. ఈ రెండు రాష్ట్రాల్లోనూ 'ఇండియా' ఎన్‌డిఎ కూటములుగా ముఖాముఖి తలపడుతున్నాయి. తెలంగాణ లాగానే జార్ఖండ్ కూడా పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకుంది. 2000లో బీహార్ రాష్ట్ర విభజన జరిగి, జార్ఖండ్ ఏర్పడింది. 24 ఏళ్లలో ఇది అయిదో ఎన్నిక. నవంబరు 13, 20 తేదీల్లో రెండు విడతలుగా రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్నాయి. నవంబరు 23న ఓట్ల లెక్కింపు. ప్రతి రాష్ట్ర ఎన్నిక లాగానే, జార్ఖండ్ ఎన్నికల్ని కూడా బిజెపి ఎంతో ప్రతిష్మాత్మకంగా తీసుకుంటోంది. మాజీ ముఖ్యమంత్రి చాంపయ్ సోరన్ తో పాటు పలువురు పేరున్న నాయకుల్ని పార్టీలోకి తిరిగి తెచ్చుకుంది. మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న అర్జున్ ముండే ముఖ్యమంత్రి అభ్యర్థి అయ్యే అవకాశాలున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. సోరెన్ లాగే, సంతాలీ అయిన మాజీ ముఖ్యమంత్రి బాబూలాల్ మరాండిని ఏడాది కిందటే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని చేసింది. ఈ ముగ్గురే కాకుండా మరో మాజీ ముఖ్యమంత్రి మధు కోడా సేవల్ని కూడా ఉపయోగించు కుంటోంది. రెండు నెలల వ్యవధిలో రెండు మార్లు రాష్ట్రంలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోడీ, ఎన్నికల ప్రక్రియ ముగిసే లోపు మరో ఆరేడు సార్లు పర్యటించేలా ప్రచార ప్రణాళిక రచిస్తున్నారు. దానికి తోడు కేంద్ర ఇతర మంత్రులు, పలువురిని ప్రచారంలో మోహరిస్తున్నారు. మొత్తంగా మహారాష్ట్రలో అధికారం నిలబెట్టుకోవడం, జార్ఖండ్‌లో అధికారం దక్కించుకోవడం లక్ష్యంగా బిజెపి పావులు కదుపుతోంది. అయితే ధరల పెరుగుదల, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలు బిజెపిని వెన్నాడుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో ప్రజలు ఎవరిని ఆదరిస్తారన్నది చూడాలి.

# జార్ఖండ్‌లో పొత్తులే కీలకం

### గిరిజన రాష్ట్రంలో పట్టు కోసం పోరాటం

### కాంగ్రెస్ కూటమితో పటిష్టంగా జెఎంఎం

### మరోమారు అధికారం కోసం బిజెపి యత్నం



రాంచీ,నవంబర్1(అక్షరంన్యూస్)

ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న జార్ఖండ్‌లో ఇప్పుడు పాలక జెఎంఎం సహకారం లేకుండా ఏమీ చేయలేని స్థితిలోకి కాంగ్రెస్ పార్టీ వెళ్లిపోయింది. సర్ఫరాజ్ అహ్మద్, సుబోధ్ కాంత్ సహాయ్, ఫుర్కాన్ అన్సారీ, రాజేందర్ సింగ్, చంద్రశేఖర్ దూబే వంటి నాయకులతో కలకలలాడిన కాంగ్రెస్ ఇప్పుడు బలం తగ్గిఉంది. పొత్తులు ఫలించడం, సంక్షేమ పథకాలు సానుకూలించడంతోపాటు సోరెన్ అరెస్టుతో రాష్ట్రంలో వ్యక్తమైన సానుభూతి పాలక 'జెఎంఎం', 'ఇండియా' కూటమికి కలసి వస్తోందని భావిస్తున్నారు. బిజెపికి బయపడి, పార్టీ మార్పిళ్ల నుంచి కాపాడుకోవడానికి సిఎం తమ ఎంఎల్‌ఎలను రెండు మార్లు ఛత్తీస్‌గఢ్‌లో క్యాంపుల్లో పెట్టాల్సి వచ్చింది. ఇకపోతే 2019లో చేజారిన జార్ఖండ్‌ను తిరిగి పొందడానికి బిజెపి ఆదివాసీల మనసు గెలిచే సకల యత్నాలూ చేస్తోంది. జెఎంఎం బలంపై గట్టిగా దెబ్బకొట్టాలనే పట్టుదలతో పని చేస్తోంది. చేసిన తప్పును సరిదిద్దుకుంటున్న భావన జార్ఖండ్ ప్రజల్లోకి వెళ్లేలా, బిజెపి గెలిస్తేఉ డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి సాగుతుందని ప్రచారంలో చెబుతున్నారు. ఆదివాసీయేతర నాయకుడు రఘుబర్దాస్‌ని ముఖ్యమంత్రి చేసి ఆదివాసీల కోపానికి కారణమైనట్లు పార్టీ నాయకత్వం గ్రహించింది. అలాగే హేమంత్ సోరెన్ పై కేంద్ర దర్యాప్తు సంస్థల కేసు, అరెస్టుతో అది మరింతగా బలపడి, బిజెపి ఆదివాసీలకు వ్యతిరేకం అన్న భావన కలిగింది. అయితే ముర్మను రాష్ట్రపతిని చేయడం కొంత కలసి వస్తోంది. జార్ఖండ్‌లో ఏ కూటమినైనా.. అంతిమంగా పొత్తులే గట్టెక్కించాలి. ఏ ఒక్కరూ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయగల ప్రజామద్దతు కూడగట్టే స్థితిలో లేరు. పొత్తుల్లో గెలిచి ప్రభుత్వాలు ఏర్పరచడం, విడిగా పోటీ చేసినపుడు ఓడి విపక్షంలో కూర్చోవడం.. ఈ అనుభవం ఇటు బిజెపి, అటు జెఎంఎం ఇద్దరికీ ఉంది. అందుకే పొత్తుల్ని ఖరారు చేసుకొని కూటమిగానే బరిలో దిగుతున్నారు. 81 స్థానాలున్న రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన మ్యాజిక్ నంబర్ 41. పార్టీల మధ్య పొత్తుతో పాటు సామాజిక సమీకరణాలపైన దృష్టిపెట్టి, గెలుపే లక్ష్యం చేసుకుంటున్నారు. 2014లో విడిగా పోటీచేసి 25స్థానాలు గెలిచిన జెఎంఎం, కాంగ్రెస్‌లు 2019 ఎన్నికల్లో కలిసి పోటీచేసి 47 స్థానాలు గెలిచి, ప్రభుత్వం ఏర్పరిచారు. 2014లో ఆల్ జార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్ (ఎజెఎస్‌యు)తో పొత్తు పెట్టుకొని 42 సీట్లు నెగ్గిన బిజెపి, 2019లో పొత్తులు బెడిసి 25 సీట్లకు పరిమితమైంది. ప్రభుత్వం పోయింది. 16శాతం జనాభాగా ఉన్న కుర్మీ మహతోల్లో పట్టున్న ఎజెఎస్‌యు కనీసం 14 అసెంబ్లీ సీట్లలో ప్రభావం చూపుతుంది. రాష్ట్రంలోని 7 జిల్లాలు, 20 సీట్లలో ప్రభావం గల ముస్లింలు సుమారు 15 శాతంగా ఉన్నారు. ఒబిసి జనాభా 46శాతం ఉంది. అందుకే, బిజెపి(68), ఎజెఎస్‌యు(10), జెడి(యు)(2), ఎల్‌జెపి(1) కలిసి పోటీ చేయాలని సయోధ్యతో ఉన్నాయి. 'ఇండియా' కూటమిలోనూ సీట్ల పంపకాలు జరిగినా.. మూడు స్థానాల్లో మిత్రపక్షాల అభ్యర్థులే పరస్పరం పోటీలో ఉండే పరిస్థితి తలెత్తింది. జెఎంఎం (43), కాంగ్రెస్ (30), రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి)(5), సిపిఐ-ఎంఎల్ (3) పార్టీలు కలిసి మొత్తం 81 స్థానాల్లో పోటీ చేయాలనుకున్నారు. కానీ, కాంగ్రెస్‌కు కేటాయించిన రెండు సీట్లలో ఆర్‌జెడి, సిపిఐ-ఎంఎల్‌కు కేటాయించిన ఒక చోట కాంగ్రెస్.. పొత్తులకు విరుద్ధంగా పోటీలో దిగుతున్నాయి. ఇన్ని సంక్లిష్టతల మధ్య జార్ఖండ్ గెలుపు ఎవరిని వరించనున్నదో నవంబరు 23 న తేలనుంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో 14లో 9 సీట్లు ఎన్‌డియే కూటమి గెలిచినప్పటికీ, 5 ఎస్‌టి రిజర్వుడు సీట్లలోనూ ఓడిపోయింది. అందుకే, ఈసారి గెలిస్తే ఆదివాసీయే ముఖ్యమంత్రి అనే సంకేతాలు ఇవ్వడానికి బిజెపి నాయకత్వం యత్నిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోయినా.. కొందరు ఆదివాసీ ముఖ్యనేతలను అసెంబ్లీ బరిలోకి దింపుతోంది. గీతాకోడ , సీతాసోరెన్ , అర్జున్ ముండా, చాంపయ్ సోరెన్ , జెఎంఎం మాజీ ఎంఎల్‌ఎ లోబిన్ ఎంబ్రామ్ వంటి వారు రంగంలో ఉన్నారు. ఆదివాసీ ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో 10, 12 అసెంబ్లీ సీట్లయినా గెలవాలనేది బిజెపి పట్టుదలగా కనిపిస్తోంది. పార్టీలోకి సరయురాయ్ తిరిగి రావడం కలిసొచ్చే అంశమని నాయకత్వం భావిస్తోంది. ఇదే అదనుగా కాంగ్రెస్ కూడా ఎదురుదాడి ప్రచారం చేస్తోంది. బిజెపి గిరిజన, ఆదివాసీ వ్యతిరేకి అనీ ప్రచారం చేస్తోంది. సిఎం హేమంత్ సోరెన్

అరెస్టయి జైల్లో ఉన్న సమయంలో ఆయన సతీమణి కల్పనా సోరెన్ విస్తృతంగా జనంలో తిరిగి కేంద్రానికి వ్యతిరేకంగా ప్రచారం చేశారు. బొగ్గు రాయల్టీలు ఇవ్వకుండా, రాష్ట్రంపై వివక్ష చూపుతూ కేంద్రం సహకరించక పోవడమేకాక, ఆర్థికంగా జార్ఖండ్‌ను దెబ్బకొట్టే కుట్రలు చేస్తోందనీ చేసిన ప్రచారం ప్రజల్లోకి వెళ్లింది. మయ్యా సమ్మాన్ యోజనతో పాటు రూ. 3584 కోట్ల మేర విద్యుత్ బిల్లుల మాఫీ, రూ.400 కోట్ల మేర రైతు వ్యవసాయ రుణ మాఫీ, డిసెంబర్ నుంచి స్టయిఫెండ్‌ను రూ.2500కి పెంచుతామన్న హామీతో ప్రజల్లో సానుకూలత పెరిగిందని భావిస్తున్నారు. కాంగ్రెస్, జెఎంఎం నుంచి ఎన్నికల ముందు బిజెపిలోకి వెళ్లిన పలువురు నేతలు తిరిగి రావడాన్ని ఓ సానుకూలాంశంగా 'ఇండియా' వర్గాలు భావిస్తున్నాయి.

## కరువు మండలాల గుర్తింపులో నిర్లక్ష్యం

### అనేక ప్రాంతాలను విస్మరించారన్న విమర్శలు




అమరావతి,నవంబర్1 (అక్షరంన్యూస్)

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల భారీ వర్షాలే కురిశాయి. నదులు పొంగాయి.. వరదలు బీభత్సం సృష్టించాయి. కృష్ణమ్మ ఇప్పటికీ ఉత్సాహంగా ఉరకలెత్తుతోంది. అయినా పలుచోట్ల ఇంకా వర్షాభావం నెలకొంది. దీంతో పలు కరువు మండలాలను ప్రకటించక తప్పలేదు. ఖరీఫ్ పంట కాలంలో కీలకంగా భావించే జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో తీవ్ర వర్షాభావం నెలకొనగా ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించింది. గత ఖరీఫ్‌లో 300 మండలాలకు పైన కరువు పరిస్థితులుండగా గత వైసిపి సర్కారు 103 మండలాలలనే గుర్తించింది. వైసిపి ప్రభుత్వం తక్కువ మండలాలను ప్రకటించిందని నాడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి కూటమి విమర్శించింది. నేడు అధికారంలోకొచ్చాక గత ప్రభుత్వ విధానాన్నే కొనసాగించింది. దుర్భిక్షాన్ని అంచనా వేసి బాధితులను ఆదుకునేందుకు ప్రకటించాల్సిన కరువు మండలాలను తగ్గించింది. రాయలసీమలోని ఐదు జిల్లాల్లో కేవలం 54 మండలాల్లోనే కరువును గుర్తించింది. వాటిలోనూ తీవ్ర స్థాయి, మధ్యస్త స్థాయి అని రెండు కేటగిరీలుగా విభజించింది. కరువు మాన్యువల్ ప్రకారం మండలాలను గుర్తించామని సర్కారు చెబుతున్నా వాస్తవంలో అదేమీ కనిపించట్లేదన్న విమర్శలు ఉన్నాయి. సగటు గణాంకాల ప్రకారం సాధారణ వర్షపాతం నమోదైంది. జిల్లాల సరాసరి కూడా అలాగే ఉంది. నెలల వారిగా, మండలాల వారీగా చూస్తేనే వాస్తవం బోధ పడుతుంది. జూన్‌లో జూన్‌లో 61 మండలాల్లో, జులై 210, ఆగస్టు 196, సెప్టెంబర్ 217 మండలాల్లో సాధారణం కంటే తక్కువ వర్షం కురిసింది. జులైలో 58, ఆగస్టు 35, సెప్టెంబర్ 68 మండలాల్లో అత్యల్ప (వర్షపులోటు 60 శాతం పైన) వర్షం నమోదైంది. కానీ ప్రభుత్వం ఈ అంశాలను పరిశీలనలోకి తీసుకోలేదు. జూన్-సెప్టెంబర్ వరకు మూడు మాసాల్లో మొత్తం కురిసిన వర్షపాతాన్ని గుర్తించింది. ఆ ప్రకారం జూన్ చివరికి 61, జూలై చివరికి 38, ఆగస్టు చివరికి 38, సెప్టెంబర్ చివరికి 54 మండలాల్లో తక్కువ వర్షం కురిసినట్లు పరిగణనలోకి తీసుకొని, ఆ మేరకే కరువు మండలాలను ప్రకటించినట్లు లెఫ్ట్ పార్టీలు మండిపడుతున్నాయి. కరువు మండలాల గుర్తింపునకు అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. వాటిలో ముఖ్యమైన వర్షపాతంను ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎపిలో 679 మండలాలుండగా ఖరీఫ్ ముగిసే సెప్టెంబర్ నెలాఖరు నాటికి 347 మండలాల్లో వర్షాభావం ఉన్నాయని ప్రభుత్వ నివేదికలున్నాయి. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కిందికొస్తే బాపట్ల, పల్నాడు మొదలుకొని ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ వ్యాప్తంగా డ్రైస్పెల్ మండలాలు గణనీయ సంఖ్యలో ఉన్నాయి. ఆ అంశాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. ఖరీఫ్ పంటల సేద్యానికి, తొలకరి వానలకు సాగు చేసిన పంటల ఎదుగుదలకు

జులై, ఆగస్టు, సెప్టెంబర్ అత్యంత కీలకం. సరిగ్గా అప్పుడే పలు మండలాల్లో డ్రైస్పెల్స్ నెలకొన్నాయి. జులై చివరికి 113 మండలాల్లో డ్రైస్పెల్స్ వచ్చాయి. ఆగస్టు ఆఖరికి 244 మండలాల్లో డ్రైస్పెల్స్ నెలకొనగా 234 మండలాల్లో సింగిల్, పది మండలాల్లో డబుల్ డ్రైస్పెల్స్ వచ్చాయి. సెప్టెంబర్ చివరాఖరికి 347 మండలాల్లో డ్రైస్పెల్స్ నెలకొన్నాయి. అప్పటికి 242 మండలాల్లో సింగిల్, 102 డబుల్, మూడు మండలాల్లో ట్రిపుల్ డ్రైస్పెల్స్ నెలకొన్నాయి. రాయలసీమలో మొత్తం 249 మండలాలుండగా ఖరీప్ చివరాఖరికి 180 మండలాల్లో డ్రైస్పెల్స్ ఉన్నాయి. కడప జిల్లాలో మొత్తం 36 మండలాలుండగా జులై నాటికి 19, ఆగస్టు నాటికి 26, సెప్టెంబర్ ఆఖరికి 31 మండలాల్లో డ్రైస్పెల్స్ ఉండగా ఆ జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా ప్రకటించలేదు. నంద్యాల, తిరుపతి జిల్లాలదీ అదే తీరు. సీమలో ప్రకటించిన జిల్లాల్లోనూ చాలా తక్కువ ప్రకటించారు. ఉదాహ రణకు అనంతపురంలో 27 మండలాల్లో డ్రైస్పెల్స్ ఉంటే కేవలం 7 ప్రకటించారు. ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం, పల్నాడు, విజయనగరం, అనకాపల్లిలో డ్రైస్పెల్ మండలాలున్నప్పటికీ ఒక్క మండలాన్ని కూడా గుర్తించలేదు.


## నేడు గోవర్ధన పూజ

### భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణుడికి అన్నప్రసాదాల నైవేద్యం

తిరుమల,నవంబర్1(అక్షరంన్యూస్)

ఐదు రోజుల దీపావళి పండుగలో భాగంగా చివరి రోజున గోవర్ధన్ పూజ నిర్వహిస్తారు. ఉత్తరాదిలో గోవర్ధన పర్వతాన్ని ఎత్తిన కన్నయ్యను పూజించే సంప్రదాయం ఉంది. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలోని శుక్ల పక్షం ప్రతిపాద తేదీ రోజున గోవర్ధన పూజ పండుగను జరుపు కుంటారు. గోవర్ధన పూజను అన్నకూట్ అని అంటే 'ఆహార పర్వతం పిలుస్తారు. ఈ రోజున హిందువులు తమ ఇళ్లలో దేవుడికి కృతజ్ఞతను తెలియజేయడానికి అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసి సమర్పిస్తారు. గోవర్ధన పూజ రోజున ఆవు పేడతో గోవర్ధన మహారాజ్ విగ్రహాన్ని ఇంట్లో తయారు చేసి కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేస్తారు. ఈసారి దీపావళి రెండు రోజులు రావడంతో గోవర్ధన్ పూజ తేదీ విషయంలో గందరగోళం నెలకొంది. గోవర్ధన్ పూజను నవంబర్ 1వ తేదీన అని కొందరు నవంబర్ 2వ తేదీన అని మరికొందరు వాదించడంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. కార్తీక ప్రతిపద తిథి శుక్రవారం సాయంత్రం 6.16 గంటలకు ప్రారంభమవుతుంది. కార్తీక ప్రతిపాద తిథి నవంబర్ 2, రాత్రి 8:21 గంటలకు తేదీ ముగుస్తుంది. అటువంటి పరిస్థితిలో ఉదయ తిథి ప్రకారం గోవర్ధన పూజ 2 నవంబర్ శనివారం జరుపుకోవాఅలని కొందరు అంటున్నారు. గోవర్ధన పూజ రోజున వివిధ రకాల ఆహారాన్ని తయారు చేసి సమర్పించే సంప్రదాయం ఉంది. శ్రీకృష్ణుడికి అన్నకూట్‌తో పాటు 56 రకాల ఆహార పదార్థాలను కూడా నైవేద్యంగా సమర్పిస్తారు. గోవర్ధన పూజ రోజున బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేచి స్నానం చేసి శ్రీకృష్ణుడిని పూజిస్తారు. కన్నయ్య సహా అన్ని విగ్రహాలను పువ్వులు, పసుపు కుంకుమ చందనంతో అలంకరించి పూలజు చేస్తారు. కుటుంబ సమేతంగా కృష్ణుడిని స్తుతిస్తూ భజనలు చేస్తారు. దీని తర్వాత పాలు, తాంబూలం, పాల పదార్థాలు, అన్నకూట్ మొదలైన వాటిని నైవేద్యంగా పెట్టడం ఆనవాయితీ. తర్వాత కుటుంబ సభ్యులందరితో కలిసి నీళ్లలో పాలు కలిపి ఏడుసార్లు కన్నయ్యకు ప్రదక్షిణలు చేస్తారు. ఇలా ఏడుసార్లు ప్రదక్షిణాలు చేసిన తరువాత, నెయ్యి దీపం వెలిగించి హారతి ఇస్తారు. ఇలా చేసిన తరవాత పెద్దల ఆశీర్వాదం తీసుకుంటారు. ఓ రకంగా దీపవాళి మరుసటి రోజు శ్రీకృష్ణుడిని కొలవడమే ఈ పండగ పరమార్థంగా చెప్పుకోవాలి.

# ఘనంగా దీపావళి వేడుకలు,.. చిన్నారుల సందడి







**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -01(అక్షరం న్యూస్ )**

చెడుపై.. మంచి సాధించిన విజయానికి ప్రత్యేకంగా జరుపుకునే దీపావళి వేడుకలు ముస్తాబాద్ మండల వ్యాప్తంగాఅత్యంత ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెల్లవారుజాములోగా ఇళ్లలో పూజలు నిర్వహించి హారతులు తీసుకున్నారు. సాయంత్రం వ్యాపార, వర్తక, వాణిజ్య దుకాణాల్లో ధనలక్ష్మి పూజలు జరిపారు. సేమియా, పెనీలు, స్వీట్లు. అరగించారు. కొత్త అల్లులకు వస్త్రాలు, బంగారం దీపావళి కట్నం గా పెట్టారు. ఇళ్లు, దుకాణాల ముంగిళ్లలో దీపాలు వెలిగించి బాణసంచా కాల్చారు. చిన్న, పెద్ద తేడాలేకుండా సాయంత్రం టపాకాయలు కాల్చుతూ ఆనందోత్సవాలతో గడిపారువ్యాపారులు దుకాణాల ఎదుట విద్యుత్ దీపాలు, రంగురంగుల కాగితాలతో మామిడి, అరటి ఆకు లతో అందంగా ఆలకరించారు. వ్యాపారులు కొత్త ఖాతా పుస్తకాలను తెరిచి పూజలు చేశారు. అనంతరం బాణా సంచా పేల్చి దీపావళి వేడుకలను ఆనందోత్సహాల మధ్య జరుపుకున్నారు ముస్తాబాద్ మండల కేంద్రం లో దీపావళి పురస్కరించుకొని శ్రీ శివ కేశవా ఆలయ రథం లు గ్రామ పూరవిధుల గుండా తిరిగాయి భక్తులు స్వాములకు మంగళహారతి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు .కొనుగోళ్లతో సందడిగా మార్కెట్ ...దీపావళి పండుగ కొనుగోళ్లతో మార్కెట్ సందడిగా మారింది. మార్కెట్లో వివిధ రకాల ప్రమిదలు, దొంతులు, బొమ్మల కొలువు విగ్రహాల విక్రయాలు జోరుగా సాగయి ఆకట్టుకునే అలంకరణ సామాగ్రి, రంగురంగుల విద్యుద్దీపాలకు డిమాండ్ పెరిగింది. లక్ష్మీదేవి పూజలో అలంకరణకు వినియోగించే అరటి మొక్కలు, బోదెలకు గిరాకీ పెరిగింది. మార్కెట్‌లో ప్రమిదలు, లైట్లు, క్యాండిళ్ల విక్రయాలు జోరందుకున్నాయి. డజన్ ప్రమిదలు రూ.50నుంచి రూ.80 వరకు విక్రయించారు . సాధారణ ప్రమిదలు రూ.20 నుంచి రూ.50 వరకు అమ్మారు. కిలో బంతిపూలు 100నుండి 50 రూపాయల ధర పలికాయి. వీటితో పాటు బాణాసంచాల దుకాణాల వద్ద కూడా పెద్ద ఎత్తున సందడి నెలకొంది


## ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఘనంగాఏక్తాదివస్ వేడుకలు




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -01(అక్షరం న్యూస్ )**
**రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యత దినోత్సవం)**

సర్దార్? వల్లభ్? భాయ్? పటేల్? జయంతి పురస్కరించుకుని ఏకతా దివస్? వేడుకలను ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పటేల్? చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సర్దార్ వల్లభ్ భాయి పటేల్ సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన దూరదృష్టి చర్యల ద్వారానే దేశ ఐక్యత సాధ్యమైందని... ఈ ఐక్యత స్ఫూర్తితో దేశ భద్రతను కాపాడటానికి నా వంతు బాధ్యత నిర్వహిస్తానంటూ, ఉక్కుమనిషి ఆశయాలను సాధించేందుకు కృషి చేస్తామని కార్యాలయ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు.దేశ సమగ్రత కోసం శ్రమించిన పటేల్? ధీరత్వం, పోరాటమే ఊపిరిగా ఆయన ప్రస్థానం సాగిందని ఎస్ ఐ కొనియాడారు. దేశ ప్రగతికి తమ వంతు సహాయం చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అని ఎస్ ఐ గణేష్ తెలిపారు ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -01(అక్షరం న్యూస్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య జన్మదిన సందర్భంగా సిరిసిల్ల లోని తెలంగాణ భవన్ లో తోట ఆగయ్య ను కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ కాలం రాజకీయల్లోనే ఉండాలని, ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు ఆయనకు జ్ఞాపిక, పుష్పగుచ్ఛాలను అందజేశారుజన్మదిన శుభాకాంక్షలు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ , ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి , బీ ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా పరిదిపేట వెంకటేష్ నరేంద్ర చారి, వంగూరి దిలీప్ జహంగీర్ పాల్గొన్నారు

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -01(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఆవునూర్ గ్రామశాఖ అధ్యక్షులు పొన్నాల పద్మ రెడ్డి, ఆధ్వర్యంలో చెక్కుల పంపిణి చేశారు బాధిత కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు .. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు కనమేని పద్మ రెడ్డి,నక్క దాసరి రవి, ప్యాక్స్ డైరెక్టర్ అవునూరి సతీష్ చెందర్ రావు, సీనియర్ నాయకులు,నక్కబిదాసరి దేవరాజ్, జక్కుల యాదగిరి, గంగడి మల్లారెడ్డి, కాసారపు దేవయ్య, నక్క దాసరి మల్లయ్య ... సోషల్ మీడియా వారియస్ దాసరి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు

## జాతి ఐక్యతకు పునాదులు వేసిన వల్లభాయ్ పటేల్

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /31 అక్టోబర్/ అక్షరం న్యూస్** : సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా గురువారం ఐ డి ఓ సి కార్యాలయంలో రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జాతి ఐక్యతపై అధికారులు మరియు సిబ్బందితో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలంతా బేధాభిప్రాయాలను విడిచిపెట్టి జాతీయ ఐక్యత భావంతో మెలగాలని చెప్పారు. దాస్య శృంఖలాలలో చిక్కుకుని సంక్షోభంలో ఉన్న భారత దేశానికి స్వాతంత్రం కావాలని భగత్ సింగ్ నుంచి మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి గొప్ప నాయకులు ఎన్నో ఉద్యమాలు చేశారని తెలిపారు. రవి అస్తమించని సామ్రాజ్యాన్ని పారదోలిన గొప్ప మహనీయులు భారత్ లో ఉన్నారని చెప్పారు. స్వాతంత్రం ఇచ్చినట్లు బ్రిటిష్ వారు ప్రకటించినప్పటికీ 500 సంస్థానాలకు అధికారాలు ఇవ్వడంతో ఎన్నో సమస్యలు ఉత్పన్నమయ్యాయన్నారు. వందలాదిమంది మృత్యువాత పడడంతో ఎంతో చాకచక్యంగా భారత తొలి ఉప ప్రధాని, కేంద్ర హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ వ్యవహరించారన్నారు. సంస్థానాలపై సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని ఉక్కుమనిషిగా సైనిక చర్యలతో జాతి ఐక్యతకు బాటలు వేశారని తెలిపారు. ఆయన చూపిన ఐక్యత మార్గంలో భారత్ నడుస్తూ ప్రపంచ దేశాల సరసన ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఏర్పడిందని అభివర్ణించారు. జాతి నాయకుల పోరాటాలు, ఉద్యమాల కృషితో దేశం పురోభివృద్ధిలో పయనిస్తుందన్నారు. జాతి మొత్తం ఐక్యతతో మెలగాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, ఏవో రమాదేవి, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్ మరియు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి వచ్చినా.. రైతు భరోసా రాలే!

### వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం కాలే ఇచ్చిన హామీలు అమలు చేసి రైతు లను ఆదుకోవాలి

### కే టీ ఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -01(అక్షరం న్యూస్ )**

వానాకాలం పంటల సాగు ముగిసి..యాసంగి పంటల సాగు ప్రారంభమవుతున్నా రైతు భరోసా పెట్టుబడి సాయం ఇవ్వలేదని. వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లు ప్రారంభించిన ఇప్పటివరకు కొనుగోలు చేపట్టలేదని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు,అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని తెలంగాణ భవన్ లో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెంగని మనోహర్ మాట్లాడతూ.సకాలంలో అధికారులు వరి కేంద్రాలు తెరిచి ధాన్యం కొనుగోలు చేస్తారని భావించినా రైతులకు చేదు అనుభవం ఎదురైందిఅని,. ధాన్యం తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాల్లో పోసి రాశుల వద్ద రక్షణ కోసం కాపలా ఉంటున్నారనీ అన్నారు . కొన్ని గ్రామా ల్లో ఇప్పట్లో కేంద్రాలు ప్రారంభమయ్యే పరిస్థితి లేకపోవడం, కేంద్రాలు ప్రారంభించిన గ్రామాల్లో కాంటా కాకపోవడంతో రైతులు తక్కువ ధరకు దళారులకు ధాన్యం విక్రయిస్తున్నారనీతెలంగాణ రైతన్న దిగాలుగా ఉన్నాడని తెలిపారు.రెండు పంటలకు కలిపి ఏడాదికి ఎకరానికి రూ.15000 చొప్పున రైతు భరోసా సాయం ఇస్తామని రైతులను నమ్మించి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ చివరికి మొండి చేయి చూపించింది.అన్నారు..కెసిఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు అన్నీ ఆగిపోయి, బతుకమ్మ చీరలు రద్దయ్యితెలంగాణ నేతన్న నిరాశలో ఉన్నాడన్నారు. పింఛన్ లు ఇచ్చిన హామీ ప్రకారం పెరగక, సకాలంలో పింఛన్ లు రాక వృద్ధుల నుండి వికలాంగుల దాకాఎదురుచూపులు చూస్తున్నారన్నారు .ఎన్నికల హామీలో ఇస్తానన్న రూ.2,500,రూపాయల నగదు స్కూటీలు ఎగ్గొట్టడంతోరాష్ట్రంలో మహిళలు, యువకులు కోపంగా ఉన్నారన్నారు ఇచ్చిన హామీల అమలు చేసే దాక కాంగ్రెస్ ప్రభుత్వన్ని విడిచి పెట్టేదు లేదని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి, బీ ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా పరిదిపేట వెంకటేష్, నరేంద్ర చారి, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు జహంగీర్ కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్,బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దేశానికి ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి

### : కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ ౦ 01(అక్షరం న్యూస్ )**



దేశానికి ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు గురువారం ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద భారత దేశ తొలి మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ40వ వర్ధంతిని ఆ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల తో కలసి ఘనంగా నిర్వహించారు. ఇంద్ర గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశ తొలి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ దేశం కోసం సర్వస్వం దారపోసిన మహనీయురాలు అని అన్నారు.గరీబ్ హటావో నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేశారని,భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి సమర్థవంతంగా పరిపాలన నిర్వహించారన్నారు. పేదరిక నిర్మూలన కోసం దీర్ఘకాలిక పథకాలు ప్రవేశపెట్టి రోటి, కపడ, మఖాన్ అందించి పేద ప్రజల గుండెల్లో నిలిచి దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మహోన్నత నాయకురాలు ఇందిర్మా గాంధీ అన్నారు. విప్లవాత్మకమైన సంస్కరణను దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన దర్శనీయకురాలు ఆమె ఆదర్శాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నేడు దేవునిపల్లి లక్ష్మీనరసింహస్వామి జాతర దుకాణాలకు వేలం

... ఆలయ కార్యనిర్వాహణాధికారి ముద్దసాని శంకర్



**పెద్దపల్లి రూరల్ నవంబర్ 1 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం దేవునిపల్లి గ్రామంలో గల ప్రాచీన చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఈనెల 13 నుండి 24 వరకు నిర్వహించనున్న జాతరలో దుకాణాల ఏర్పాటు కోసం ఈనెల రెండవ తేదీ శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాన అధికారి ముద్దసాని శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. దేవునిపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక కార్తీకమాసంలో బ్రహ్మోత్సవాల పేరుతో స్వామివారి కల్యాణం రథోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తారు. ఈ వేడుకలకు తెలంగాణతోపాటు సమీపన ఉన్న మహారాష్ట్ర చత్తీస్గడ్ రాష్ట్రాల నుండి భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారు. ఈ సందర్భంగా జాతరలో టెంకాయ అమ్మకం కోసం 50 వేల రూపాయలు, లడ్డు పులిహోర ప్రసాదం కొరకు 50 వేల రూపాయలు, పేలాలు పుట్నాల కొరకు కోసం పదివేల రూపాయలు దారావద్దు చెల్లించి ఆలయ ఆవరణంలో నిర్వహించిన బహిరంగ వేలంలో ఆసక్తి కలిగిన వారు పాల్గొనాలని ఈవో సూచించారు. వేలంపాటలో దుకాణాలు పొందినవారు 13 నుండి 24 తేదీ వరకు జరిగే ఉత్సవాల సందర్భంగా అమ్మకాలు చేపట్టుకునేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన వారు సూచించిన విధంగా డిపాజిట్లతో వేలంపాటకు హాజరుకావాలని కోరారు.

## వరి కోతలు వాయిదా వేయండి ఏవో భాస్కర్



**ఓదెల/పెద్దపల్లి నవంబర్ 01(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని కొలనూర్ ఓదెల వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను సందర్శించిన మండల వ్యవసాయ శాఖ అధికారి బి భాస్కర్ ఉదయాన్నే కురిసిన వర్షానికి తడిసిన వడ్లను పరిశీలన చేశారు ఈ సందర్భంగా ఏవో భాస్కర్ మాట్లాడుతూ రాబోవు 2-3 రోజుల్లో మండలంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ,రైతులు తమ వరి పొలం కోతలను వాయిదా వేసి , 4 రోజుల తర్వాత వరికోతలు చేపట్టాలని అన్నారు .ఇదివరకే కోసిన రైతులు ,పొలం వద్దనే తమ ధాన్యాన్ని టార్పాలిన్ తో కప్పుకొని తడవకుండా చూసుకోవాలి. జిల్లాలో 3-4 రోజుల తర్వాత పొడి వాతావరణం ఉంటుంది కావున ,కోతలు నిర్వహిస్తే వరి ధాన్యాన్ని నిర్దేశించిన తేమ శాతం 17 % వచ్చే వరకు ఆరబెట్టుకునేందుకు అవకాశం ఉంటుంది . పచ్చి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొని వస్తే ధాన్యం తరుగుతో రైతాంగం నష్టపోయే అవకాశం ఉంటుందని జిల్లా అధికార యంత్రాంగం సూచించడం జరిగిందని అన్నారు కావున రైతులందరూ పరిస్థితులను గమనించుకుంటూ వరి పొలాలు కోతలు మొదలు పెట్టాలని ఏవో భాస్కర్ తెలియజేశారు

## ఈనెల 6న కలెక్టరేట్ ఎదుట జరుగు ధర్నాను జయప్రదం చేయండి

**విద్యాహక్కు చట్టం 2009 ను అమలు చేయాలి.**

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 1 నవంబర్ /అక్షరం న్యూస్:**

విద్యాహక్కు చట్టం 2009 ను అమలు చేయాలనే డిమాండ్ తో ఈనెల 6వ తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగు ధర్నాను జయప్రదం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కోరారు.శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఏ ప్రకారం దేశంలోని 6 నుండి 14 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించాల్సి ఉండగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఎస్సీ,ఎస్.టి,బీసీ,దివ్యాంగులకు ప్రైవేటు విద్యాసంస్థలలో 25% రిజర్వేషన్ కల్పించాలని,2009 లో చట్టం చేసిన విద్యాహక్కు చట్టాన్ని ఏ ప్రైవేట్ పాఠశాలలు అమలు చేయడం లేదని ఆరోపించారు.పాలకులే పాఠశాలలు,కళాశాలలు నిర్వహిస్తూ ఉండటం చేత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు.విద్యాహక్కు చట్టం 2009(ఆర్ టి ఈ)అమలు కొరకు దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి వీరు నాయక్,కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు సాయి,వంగా రవిశంకర్ పాల్గొన్నారు.

## వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమం

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షర న్యూస్) నవంబరు 01:**



దీపావళి అమావాస్య సందర్భంగా వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కంచన పల్లి క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పోకల శివకుమార్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గందె వీరయ్య, వాసవి సేవా సంఘం అధ్య కుడు ఓరుగంటి శంకర్ంగం, తుమ్మలపల్లి సోమేశ్వర్, బచ్చు శ్రీనివాస్, కూరెల్ల ఉపేందర్, గందె రవిందర్, పోకల పోచనాదం , గందె లిరిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మానవులు జ్ఞానవంతులుగా జీవించడమే నిజమైన దీపావళి



## సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల- నగేష్

**జ్యోతి నగర్ నవంబరు 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

: మనిషి చింతనలకు కారణమయ్యే ప్రతి దుష్ట ఆలోచనను విడనాడి మనిషి అశాంతికి కారణమయ్యే కోరికను జయించి జ్ఞానవంతుడుగా జీవించడమే నిజమైన దీపావళి అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల- నగేష్ అన్నారు.గురువారం రాత్రి సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్ అన్నపూర్ణ కాలనీలో బౌద్ధ ధమ్మ దివపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బుద్ధుని విగ్రహం వద్ద దీపాలు వెలిగించి, పూలతో ప్రత్యేక అలంకరణ చేసి బుద్ధవందనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దుఃఖాన్ని జయించి శాంతి మార్గం అనుసరించడమే నిజమైన వెలుగని, ఒకరి మరణాన్ని పండుగ చేసుకునేది ఎప్పటికీ జ్ఞానం కాదని అన్నారు. సిద్ధార్థ గౌతముడు జ్ఞానోదయం పొంది 'బుద్ధుడు 'గా మారిన తరువాత కపిలవస్తు నగరానికి మొదటిసారి అశ్వయుజ మాసం బహుళ చతుర్ధశి రోజున రావడం జరుగుతుందని,ఆ రోజు అమావాస్య కావడంతో బుద్ధుడు నడిచి వచ్చే దారి వెంట కపిలవస్తు ప్రజలు దీపాలు వెలిగించి బుద్ధునికి స్వాగతం పలికారని తెలిపారు.

అప్పటినుంచి మన దేశంలో అశ్వయుజ బహుళ చతుర్ధశి నాడు బౌద్ధ ధమ్మ దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ దీపావళి మనలో మూఢనమ్మకాలతో నిండిన అంధత్వాన్ని పోగొట్టి మెరుగైన సంఘం కోసం జ్ఞానం సంపాదించిన బుద్ధ భగవానుడు మాదిరి మనందరం చీకటి ప్రపంచంలో నుంచి వెలుగును ప్రసాదించే శాస్త్రీయ విజ్ఞానం వైపు వచ్చేలా జ్ఞాన సిద్ధి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ ఎన్ టి పి సి కమిటీ సభ్యులు చీమల ఆనంద్, చందనగిరి శివప్రసాద్, ఆత్రం హరీష్, ఉట్నూరి మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌లో చేరిక...



**పెద్దపల్లి రూరల్ నవంబర్ 1 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామానికి చెందిన కార్మిక నాయకుడు పెర్క రాజమల్లు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. ఉమ్మడి జిల్లా కార్యదర్శి బొంకూరి సురేందర్ సన్ని ఆద్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి రాజమల్లుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సురేందర్ రెడ్డిని సన్నీ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏఐఎఫ్ బీ అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో పోటీ పడి విజయం సాధించేలా పని చేయాలని నాయకులకు సురేందర్ రెడ్డి సూచించారు.

# రామగుండం కార్పొరేషన్ లో 65 847 ఇళ్లలో సమగ్ర సర్వే ప్రారంభం

**జ్యోతి నగర్ నవంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం పురపాలక సంస్థ పరిధిలో ఉన్న 65 847 ఇళ్లలో సమగ్ర సర్వే నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.సామాజిక , ఆర్థిక, విద్య , ఉపాధి , రాజకీయ , కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) నిర్వహణకు రామగుండం నగర పాలక సంస్థ అన్ని ఏర్పాట్లు చేసింది. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 50 డివిజన్ లలో మొత్తం 65, 847 ఇండ్లు ఉన్నాయి. వీటిని 150 నుండి 175 వరకు ఉన్న ఇళ్లకు ఒక బ్లాక్ చొప్పున 446 ఎన్యూమరేషన్ బ్లాక్ లుగా విభజించి ఒక్కొక్క బ్లాక్ కు ఒక్కొక్క ఎన్యూమరేటర్ కు సర్వే విధులు కేటాయించారు. సర్వే నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి 51 మంది సూపర్వైజర్లకు భాద్యతలు అప్పగించారు. ఎన్యూమరేటర్లకు, సూపర్వైజర్లకు శుక్రవారం సింగరేణి కమ్యూనిటి హాల్ లో శిక్షణ ఇచ్చారు. సర్వే సామాగ్రి కూడా ఎన్యూమరేటర్ లకు అందజేశారు . ఈ నెల ఆరవ తేదీ నుండి సర్వే ప్రారంభం కానున్న నేపథ్యంలో శుక్రవారం నుండే ఎన్యూమరేటర్ సిబ్బంది హౌస్ లిస్టింగ్ ప్రారంభించారు. . హౌస్ లిస్టింగ్ లో భాగంగా సర్వే ప్రారంభానికి ముందే ఇంటి%శీ%టికి వెళ్ళి సర్వే ఉద్దేశ్యాన్ని ఇంటి యజమాని , కుటుంబ సభ్యులకు వివరిస్తున్నారు. సర్వే సిబ్బంది షెడ్యూల్ వివరిస్తూ ఆధార్ కార్డు , ఆహార భద్రత కార్డు , పట్టా పాస్ పుస్తకం కాపీలు దగ్గర ఉంచుకోవాలని సూచిస్తున్నారు. స%శీ%దర్శించిన ఇంటికి ప్రభుత్వం పంపిణీ చేసిన స్టిక్కర్ అంటిస్తున్నారు.

## ఎమ్మెల్యే ఆదేశంతో 31 డివిజన్‌లో కుంగి పోయిన రోడ్డు ప్రదేశాన్ని పరిశీలించిన అధికారులు

**జ్యోతి నగర్ నవంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



: గోదావరిఖని పట్టణం శివాజీ నగర్ (31వ డివిజన్) ప్రధాన కూరగాయల మార్కెట్‌ను ఆనుకొని ఉన్న మురికి కాలువ పక్కనే ఉన్న సిమెంటు రోడ్డు కుంగి పోయింది. గత కొద్దిరోజుల నుంచి మురికి కాలువ ప్రమాదకరంగా మారడంతో పక్కనే ఉన్న రోడ్డు కొద్ది కొద్దిగా పగుళ్లు చూపుతుంది. ఇటీవల ఒక్కసారిగా కూలిపోవడంతో ఈ వైపునకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మురికి కాలువ పక్కన ఉన్న రోడ్డు కుంగి పోవడంతో భారీ జేసీబీ యంత్రం కాలువలో పడిపోయింది. దీంతో విషయం తెలుసుకున్న రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఎస్ ఇ శివానంద్, ఈ ఈ రామన్, డి ఇ హనుమాన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పరపు శ్రీనివాస్, సింహాచలం, డేవిడ్. కార్పొరేషన్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మహంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్ రోడ్డు కుంగిపోయిన ప్రదేశాన్ని పరిశీలించారు. వీలైనంత త్వరగా మురికి కాలువ, రోడ్డు నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. ఇలాగే అయితే పక్కనే ఉన్న నిర్మాణాలకు ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నేతలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్య చాలా రోజుల నుంచి ఉందని, దీనికి వెంటనే శాశ్వత నిర్మాణాలు చేసి పరిష్కరించాలని ప్రజా ప్రతినిధులు అధికారులకు విన్నవించారు. త్వరగా నిర్మాణాలు చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగుల జీవన్ ప్రమాణ లైఫ్ సర్టిఫికెట్ మొబైల్ యాప్ ద్వారా సమర్పణ

**జ్యోతి నగర్ నవంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, అధికారులు వారి పెన్షన్, కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం పొందాలంటే వారు ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో జీవన్ ప్రమాణ లైఫ్ సర్టిఫికెట్ తో పాటు, సీపీఆర్ ఎం ఎస్ మెడికల్ లైఫ్ సర్టిఫికెట్స్ పెన్షన్ కొరకు సీఎంపిఎఫ్ సంస్థ,మెడికల్ రెన్యువల్ వరకు మీ సేవ, ఇంటర్నెట్ కేంద్రాల నుంచి బయో మెట్రిక్ వేలి ముద్రల మెషిన్ ద్వారా సమర్పించాలి. కొన్ని సార్లు మీ సేవ కేంద్రాలలో సాంకేతిక లోపాల వలన లైఫ్ సర్టిఫికెట్ జెనరేట్ కాకపోవడంతో పెన్షన్ ఆగిపోయిన ఘటనలు ఉన్నాయి.కానీ ప్రస్తుతం జీవన మొబైల్ యాప్ ద్వారా కూడా లైఫ్ సర్టిఫికెట్ ఫేస్ అతేంటికేషన్ విధానం ప్రవేశపెట్టిన తరువాత మేడ్చల్ -మల్కాజి గిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ సుప్రభాత్ టౌన్ షిప్ లో నివసిస్తున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ఆధ్వర్యంలో జీవన్ ప్రమాణ లైఫ్ సర్టిఫికెట్ లను మొబైల్ ఆప్ ద్వారా సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజా నర్సు, సత్యనారాయణ, కొట్టే సత్యనారాయణ, ఎం.సత్యనారాయణ, ప్రతాప్ సింగ్, వెంకట్ రెడ్డి, సర్జిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అవునూర్‌లో ఆడకూతురు వివాహానికి ఆర్థిక సాయం చేసిన పలువురు...

## దాతల సాయం కోసం గ్రామ యువకులు చరవాణి, సామజిక మాధ్యమల ద్వారా కృషి





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ - 01(అక్షరం న్యూస్ )**
వాట్సాప్ అంటే కేవలం వ్యక్తిగత అంశాలను షేర్ చేయడం కాదు.. ఆ గ్రూపులో సభ్యుల కష్టాల్లో కూడా పాలు పంచుకునే గ్రూపులు కూడా ఉన్నాయి.. ఇటీవల పెరిగిన సోషల్ మీడియా ప్రభావంతో యువతతోపాటు అనేక మంది సోషల్ మీడియాలో తమవంతు పాత్రను పోషిస్తున్నారు.. మనిషి నేరుగా తెలియకున్నా .. ఆ మనిషి కష్టాన్ని సామాజిక మాద్యమాల (%ంశీఛిఱబశ్రీఎవసఱఱ%) ద్వారా తెలుసుకుని ఆదుకునేందుకు ముందుకు వస్తున్నారు.
వివరాల్లోకి వెళ్తే%ఱ%. రాజన్న సిరిసిల్లా జిల్లా ముస్తాబాద్ మండల అవునూర్ గ్రామానికి చెందిన మండపల్లి రాము లు - ఎల్లవ్వ అనే నిరుపేద దంపతులకు కూతురు అంజలి వివాహం నిశ్చయం అయింది. కాని లారీ క్లీనర్ గా 35సంవత్సరాలనుండి పనిచేస్తూ, కనీసం ఉండడానికి స్వంత ఇల్లు లేక ఆర్థిక స్థోమత లేక కూతురు వివాహం ఎలా జరిపించాలో తెలియక స్థానిక గ్రామ యువకుల దృష్టి కి తీసుకవచ్చి అంజలి వివాహం, ఆర్థిక పరిస్థితి గురించి వివరించారు. దీనిపై గ్రామ యువకులు దాతలకు చరవాణి ద్వారా వాట్సాప్ ద్వారా సమాచారం చేరవేసి ఆర్థిక సాయం అందేలా అండగ నిలిచారు. ఈ క్రమంలో నే కొండాపూర్ గ్రామానికి చెందిన సామాజిక సేవకులు డాక్టర్ చిగురు ఆది మలన్ బాబా వారి సోదరుడు బీజేపీ ఓ బీ సి మోర్చా మండల అధ్యక్షులు చిగురు వెంకన్న తమ వంతు సహాయం గా 50కిలో ల బియ్యం అందచేశారు. ప్రముఖ ముస్తాబాద్ వైద్యులు చింతోజు శంకర్ రూ.5000, మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు రూ.5000, పార్లమెంట్ కో కన్వీనర్ కనమెని చక్రదర్ రెడ్డి రూ 5000వేల రూపాయలు, అవునూర్ రమణ రావు శాంత (తహసీల్దార్ )గారు రూ,5000వేల రూపాయలు, అవునూర్ గ్రామానికి చెందిన ,2011-12( ఎస్ఎస్సి) యంగ్ యూత్ అసోసియేషన్ వారు రూ 5000వేలు,2015-2016 సంవత్సరము కు చెందిన పదో వ తరగతి బ్యాచ్ రూ.5000వేల రూపాయలు, దుర్గా మాత అసోసియేషన్ 2006-2007సంవత్సరము ఎస్ఎస్సి బ్యాచ్ రూ,5000వేల రూపాయలు ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమం లలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సౌళ్ళ క్రాంతి, బీజేపీ నాయకులు చిట్టీ నేని శ్రీనివాస్ రావు, జింక సాయి. యూత్ సభ్యులు, అవునూర్ గ్రామస్తులు పాల్గొన్నారు. నవంబర్ 3 తేదీన జరగబోయే అంజలి వివాహం కు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించి అండగా ఉండాలని. ఆడపిల్ల కుటుంబం కు చేయూత ఇవ్వాలని గ్రామస్తులు కోరారు.

## నిర్దేశించిన గడువులోగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి చేయాలి.. జే అరుణ శ్రీ



**జ్యోతి నగర్ నవంబరు1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
నిర్దేశించిన కాల వ్యవధిలో ప్రణాళికాబద్ధంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం ఆర్ జి %-% 1 , సింగరేణి కమ్యూనిటి హాల్ లో ఎన్యూమరేటర్ల కు , సూపర్ వైజర్ లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రణాళికా శాఖ నుండి జారీ చేసిన మార్గ దర్శకాలననుసరించి సమగ్ర సర్వే ఫారమ్ నింపాలని అన్నారు. తమకు కేటాయించిన ఎన్యూమరేషన్ బ్లాక్ లోని అన్ని ఇళ్లను సందర్శించి సర్వే ఉద్దేశ్యాన్ని వివరించి పూర్తి వివరాలు సేకరించి షెడ్యూల్ పూరించాలని అన్నారు. సర్వే షెడ్యూల్ ముందుగా తెలియజేసి కుటుంబ సభ్యులు తమ వద్ద ఆధార్ కార్డు , రేషన్ కార్డు , ధరణి పాసు పుస్తకం అందుబాటులో ఉంచుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. కంప్యూటర్ ప్రొజెక్టర్ సహాయంతో ఎన్యూమరేటర్లకు , సూపర్ వైజర్ లకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో అడిగిన వివరాలను పూరించడ%శీ%పై డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ లింగారెడ్డి శిక్షణ ఇచ్చారు. రామగుండం తహశీల్దార్ కుమార స్వామి , అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ రాజలింగు , నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ ఆంజనేయులు , ఆర్ ఐ లు శంకర్ రావు , కరుణాకర్ , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ , మెప్మా టి ఎం సి ఊర్మిళ , సి ఓ లు , ఆర్ పి లు , అంగన్ వాడీ కార్యకర్తలు , ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. కాగా నగర పాలక సంస్థ పరిధిని 446 ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి ఒక్కొక్క బ్లాకుకు 150 నుండి 175 వరకు ఇండ్లు కేటాయించారు. ఎన్యూమరేటర్ల కు సర్వే సామాగ్రి పంపిణీ చేశారు.

## కాంగ్రెస్ నాయకుడు గ్రంధీ ప్రవీణ్ ఇంట్లో దీపావళి సంబరాలు...
## పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు..



**ఖమ్మం/ వైరా నవంబర్ 1( అక్షరంన్యూస్)**
యువజన కాంగ్రెస్ నాయకుడు గ్రంది ప్రవీణ్ నివాసంలో దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహిం చారు, ఈ దీపావళి సంబరాల్లో పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు తోపాటు వైరా పట్ట కాంగ్రెస్ నాయకుడు దర్నా రాజశేఖర్ మరియు ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వా సుజాత అభిమాన సంఘం నాయకులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా అందరూ క్రాకర్స్ ను వెలిగించి దీపాలు సంబరం జరుపుకున్నారు. పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు మాట్లాడుతూ చెడుపై మంచి గెలిచే విధంగా దీపావళి మంచికి ప్రతిరూపంగా నిలిచిందని అన్నారు. ప్రవీణ్ ఇంట్లో సంబరాలు చేయడం ఎంతో శు భ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి శ్రీనివాస్ రావు , మిట్టపల్లి రాఘవరావు,అనుమేలు బాస్కార్ రావు ,తటికొండ రాము ,మైలవరపు శ్రీనివాస్ రావు, జనర్దన్,గుండెల రవి,పెనుగోండ ఉపేందర్,మిట్టపల్లి సత్యనారాయణ, బండరి క్రిష్ణారావు, పసుమర్తి శేఖర్ ,రాయల నాగేశ్వరరావు,కొణతం రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్

**సరఫరా సౌకర్యం, ఫ్యాన్ వితరణ..**

**పిల్లలకు, మహిళలకు ఉపయోగపడే పనులు చేసే అవకాశాన్ని నా అదృష్టంగా భావిస్తా.. బీపీ నాయక్**



**ఖమ్మం/ వైరా నవంబర్ 1 (అక్షరంన్యూస్)**
బోనకల్: మండల కేంద్రంలోని ఓ అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్ ను వితరణగా ఇచ్చిన కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్. గత 20 సంవత్సరాలుగా నడుపుతున్న అంగన్వాడి కేంద్ర నిర్వాహకులు తీవ్ర ఉక్కపోతతో పిల్లలు, ఇక్కడికి వచ్చే గర్భిణీలు, బాలింతలు బాగా ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని బీపీ నాయక్ దృష్టికి తీసుకువెళ్లగా అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సరఫరా ఉందా అని అడిగారు, దీనికి నిర్వాహకులు విద్యుత్ సరఫరా కూడా లేదు చెప్పారు. 48 గంటల్లో మీ అంగన్వాడీ కేంద్రంలో ఫ్యాన్ తిరుగుతుంది అని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారమే రెండు రోజుల వ్యవధిలో ఆ అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సరఫరాతో పాటు, ఫ్యాన్ ను అమర్చి వారికి కానుకగా ఇచ్చారని అంగన్వాడి కేంద్ర నిర్వాహకులు, మహిళలు ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు, సహాయకురాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా కుటుంబాలకు గుర్తింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 1 నవంబర్/ అక్షరం న్యూస్:** నవంబర్ 6 నుండి మొదలయ్యే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శు క్రవారం పాల్వంచ మండలం పునుకుల గ్రామంలో నిర్వహిస్తున్న కుటుంబాలకు గుర్తింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని ఎన్యుమరేటర్లకు తగు సూచనలు చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ ప్రతి ఒక్క ఎన్యూమరేటర్ వారికీ కేటాయించిన బ్లాక్ ప్రకారముగా ప్రతి ఇంటిని ప్రతి కుటుంబము ను గుర్తించాలని, 1 వ తేదీ నుండి 3 వ తేదీ వరకు ఇట్టి ఇంటి గుర్తింపును పూర్తి చేసి ప్రతి కుటుంబము న కు హౌస్ లిస్టింగ్ స్టికర్ ను అతికించాలని తెలియచేసినారు. ఎన్యూమరేటర్లు తు.చ తప్పక ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సమాచారాన్ని నింపాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి ఇంటి నుండి స్పష్టత కల్గిన ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. ఈ సర్వే ఉద్దేశ్యం రాష్ట్రము లోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు మరియు ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కొరకై వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి మరియు రాజకీయ అవకాశములు మెరుగు పరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం మరియు వాటిని అమలు చేయడం ప్రభుత్వ లక్ష్యమని ప్రజలకు తెలియ చేసి అందరు ఇంటింటి కుటుంబ సర్వే లో పాల్గొనేలా చేయాలి అని తెలియ చేసినారు. ఎన్యూమారెటర్లు సర్వే చేయుటకు తీసుకోవాలసిన జాగ్రత్తలు,సూచనలు తెలియచేసినారు. ఈ కార్యక్రమం లో పాల్వంచ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ కె విజయభాస్కర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి శ్రీ బి నారాయణ, పంచాయతీ కార్యదర్శి బి బాబూరావు, అంగన్వాడీ టీచర్లు,ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగామాజీ ఎంపీ బీబీ పాటిల్ జన్మదిన వేడుకలు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 1/అక్షరంన్యూస్:**
ఎల్లారెడ్డి మండలకేంద్రంలో ని బిజెపిపార్టీఆఫీస్ లోశు క్రవారంమాజీ ఎం పి బీబీ పాటిల్ పుట్టినరోజు వేడుకలను పా ర్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు ఈకార్యక్రమంలో బిజెపిమండల అ ధ్యక్షులు పెద్దెడ్లనర్సింలురాష్ట్ర నాయకులు బత్తినీ దేవేందర్ మర్రి బాలకిషన్ బిజెపి జి ల్లా కోకన్వీనర్ ప్యాలాల రాములు మండల జనరల్ సెక్రటరీ నరేష్ పట్టణఅధ్యక్షుడు స తీష్ ఓబీసీ పట్టణ అధ్యక్షుడు శివఐటి సెల్ అధ్యక్షుడు గజానంద్ పట్టణజనరల్ సెక్ర టరీ రాజేష్ సీనియర్ మాజీ ఎంపిపి నక్క గంగాధర్ వంగపల్లి కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు

# భూమి బుక్తి విముక్తి కోసం ...

**భారత విప్లవ ఉద్యమంలో ...ప్రాణాలర్పించిన అన్నలు ..అక్కలకు విప్లవ జోహార్లు**



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 1 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా .టియుసిఐ. తల్లాడ ఏరియా అధ్యక్షులు పటాన్ నాగులు మీరా అధ్యక్షతన అమరవీరుల ఫోటోలకు పూలతో నివాళులర్పించి జోహార్లు తెలియజేశారు. ఈ సందర్భంగా టి యు సి ఐ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్.కె లాల్మియా మాట్లాడుతూ సోషలిస్టు సమాజాన్ని సాధించడమే అమరవీరులకు అర్పించే నిజమైన నివాళిని. పెట్టుబడుదారి దోపిడీదారుల సమాజాన్ని ఓడించి కార్మిక. కర్షక. కష్టజీవుల. స్త్రీలకు సమాన హక్కులను సాధించటమే అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి అని. ప్రజలపై జరుగుతున్న పెట్టుబడి దారి దోపిడీని భూస్వాముల పెత్తందారుల అణిచివేతను ఓడించాలని ఆయన కోరారు. దేశంలో జరుగుతున్న దోపిడి విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులు వేలాది మందిని హతమార్చారని నేడు కూడా పెట్టుబడిదారి భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్న వారిని కాల్చి చంపుతున్నారని దీని మీద ఎటువంటి న్యాయ విచారణ లేకుండా చేస్తున్నారని కోర్టులు పాలకులకు తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేడు రైతాంగానికి పండించిన పంటలకు గిట్టుబాటు ధర పాలకొల్లు ఇవ్వటం లేదని రైతును నిండా ముంచుతున్నారని మీ తప్పుడు పాత్రధాని ఆయన. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కనీసం రైతు బీమా గాని కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వటం లేదని ఆయన అన్నారు. నేడు దేశంలో ఆదాని అంబానీల దోపిడి పెరిగిపోతుందని దీనికి పాలకులు వర్తస్తు పలుకుతున్నారని. దేశంలో నిరుద్యోగం పెరిగిందని దేశంలో ప్రైవేటీకరణ సరళీకరణ గోపులేషన్ విధానాలతో దేశాన్ని సామ్రాజ్యవాదులకు పెట్టుబడిదారి వర్గాలకు తాకట్టు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారత విప్ల ఉద్యమంలో తరిమిలి నాగిరెడ్డి దేవులపల్లి వెంకటేశ్వరరావు చంద్ర పుల్లారెడ్డి రాయల సుభాష్ చంద్రబోస్ టీవీ కృష్ణ కొల్లా వెంకయ్య పంచాయతి నిర్మల ఎల్లన్న దొరన్న బాటన్న ధర్మన్న పొట్ల రామ నరసయ్య పొట్లపల్లి శ్రీశైలం సుశీల చింతా లక్ష్మి కోటన్న పరుశురాములు వారి ఆశయ సాధన కోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో పోరాడాలని ఆయన అన్నారు తల్లాడ ఏరియా కమిటీ నాయకులు రమేష్ సొందు కృష్ణ అబ్రహం వెంకటి సుబ్బారావు ద్వారక నాగేశ్వరరావు శేఖర్ దేవా నాగ రాజు ప్రసాద్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ పోరాట ఫలితమే మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంపు..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 1 ( అక్షరంన్యూస్)

గత 14 ఏళ్లగా అర్ధా ఆకలితో అలమటిస్తూ అరకోర సౌకర్యాలతో కాలం వెళ్లదీస్తున్న వసతి గృహాల విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ పోరాటం ఫలితంగానే మెస్ ఫాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని. ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటిక్యాల రామకృష్ణప్రభుత్వం పెంచడం అభినందనీయమన్నారు.స్థానికగిరి ప్రసాద్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..3 నుంచి7, వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 950 నుంచి 1330, 8,నుంచి 10 పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 1100నుంచి 1540,ఇంటర్మీడియట్ నుండి పీజీ వరకు విద్యార్థిని విద్యార్థులకు 1500 నుంచి 2100 వరకు దీనితోపాటు కాస్మోటిక్ చార్జీలు 3,నుండి 7వ తరగతి వరకు విద్యార్థులకు 55 నుండి 175 వరకు 8,నుండి 10వ తరగతి విద్యార్థులకు 75 నుండి 275 వరకు 3,నుంచి 7 తరగతి విద్యార్థులకు 62 నుండి 150 వరకు 8,నుండి 10 వరకు 62 నుండి 200 వరకు పెంపుదల చేయడం జరిగిందని ఇది ఏఐఎస్ఎఫ్ పోరాట ఫలితమేనని ఆయన పేర్కొన్నారు. చలికాలం సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు తక్షణమే దుప్పట్లు పంపిణీ చేయడంతో పాటు వసతి గృహాల భవనాలకు మరమ్మతులు చేయించి కిటికీలు తలుపులను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మరిన్ని పోరాటాలకు శ్రీకారం చుట్టనున్నట్లు. ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శివనాయక్ వంశీ జిల్లా నాయకులు రాకేష్ ప్రతాప్ గణేష్ గోపి తదితరులు పాల్గొన్నారు..

## ఈనెల 3న 20 వేల మందితో ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన వన సమారాధన...

### కుల,మత, రాజకీయాలకు అతీతంగా ఆత్మీయ సమ్మేళనం.

### పాత్రికేయుల సమావేశంలో టీజీఇ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు వెల్లడి.

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 1 (అక్షరంన్యూస్)




ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజల వద్దకు చేర్చేందుకు నిత్యం పని ఒత్తిడితో ఉండే ఉద్యోగులలో మానసిక ఒత్తిడిని తగ్గించి, ఉత్సాహాన్ని మరియు ఐక్యతను పెంచేందుకు ఈనెల 3న(ఆది వారం) తెలంగాణ ఉద్యోగుల,-గజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ మొత్తం 20 వేల మంది ఉద్యోగ కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనంతో పాటు వనసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు టీజీఇ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి మామిడి తోటలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కార్యక్రమ వివరాలు వెల్లడించారు.శుక్రవారం ఖమ్మం నగరంలోని చెరుకూరి వారి మామిడి తోటలో ఉపాధ్యాయ సంఘం ఎస్టీ ఎఫ్ రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు, నాగిరెడ్డి, టీజీఓ జిల్లా అధ్యక్షులుకాస్తాల సత్యనారాయణ, కార్యదర్శి వేలాద్రి, టి ఎన్ జి ఓస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, కొణిదెన శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్, ఇతర జె ఏ సి, భాగస్వామ్య ఉద్యోగుల సంఘ నాయకులతో కలిసి ఏలూరి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సైతం హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. 206 సంఘాలతో జేఏసీ ఏవిధంగా ఏర్పడిందో, అదేవిధంగా పూర్వ వైభవం తేవడానికి ఈ ప్రయత్నం అన్నారు. ఉద్యోగులలో మానసిక ఉల్లాసాన్ని పెంచేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఉద్యోగుల ఐక్యతను చాటిచెప్పే లక్ష్య%శీ%తో కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు. దీనికి జిల్లాకు చెందిన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లతోపాటుగా జిల్లాకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మెన్లు, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ మేయర్, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ ను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించామని వివరించారు. అలాగే ఎంపిక చేసిన కొందరికి సన్మాన కార్యక్రమం ఉంటుందని అన్నారు. కుల,మత,రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కు ఉద్యోగుల కుటుంబ సంభ్యులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.వన సమరాధనకుఉద్యోగుల కుటుంబాలకువచ్చే వీలుగా ఖమ్మం నగరంలోని ఆరు సెంటర్ల నుంచి ప్రత్యేకంగా బస్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటుతో ఉద్యోగులకు నమ్మకం పెరిగిందన్నారు.అపరిష్కృతంగా ఉన్న ఐదు డీఏ లలో,ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఒక్క డీఏ ను మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చశారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్ ఉద్యోగుల 53 డిమాండ్లను ప్రభుత్వం ముందుంచి, పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ బాబురత్నాకర్, వై వెంకటేశ్వరరావు, ఎస్ విజయ్, పి నాగేశ్వరరావు, కె కృష్ణారావు, వెంకటపతి రాజు ఎం రాజేష్, కొమరగిరి దుర్గాప్రసాద్, వల్లపు వెంకన్న, చందాకాని రమణ యాదవ్ , ఆంజనేయులు, శ్రీధర్ సింగ్, జి ఉషారాణి, ఎస్ లలిత కుమారి, బుసా చంద్రశేఖర్, గంగవరపు బాలకృష్ణ, ఎర్రా రమేష్, పెద్ద పుల్లయ్య, కొప్పుల దిలీప్, రుక్మారావు, ఏలూరి కొనార్, తాళ్లూరి శ్రీకాంత్, సగ్గుర్తి ప్రకాష్, జంగం లక్ష్మణరావు, పెద్దినేని రాధాకృష్ణ, రుక్మారావు, మట్టా శ్రీను,కోడి లింగయ్య, మధుసూదనరావు, రవిచంద్ర, బిక్కునాయక్, వెంకటేశ్వర్లు, వేణు, ఎస్ లలిత కుమారి, సుమమాలిని, ప్రమీల, వేణు, లలిత కుమారి, ఎస్ భవాని, పద్మ, అంజమ్మ, మన్మధరావు, ముఖీద్, తదితరులు పాల్గొన్నారు...

## విద్యార్థుల మెస్ చార్జీల పెంపు అభినందనీయం..

ఖమ్మం/ వైరా నవంబర్ 1 (అక్షరంన్యూస్)



గత కొన్ని సంవత్సరాలుగా పెరగని మెస్ చార్జీలతో పిల్లలకు పౌష్టికాహారం కష్టంగా ఉన్న సందర్భంలో ప్రభుత్వం కొత్తగా మెస్ చార్జీ లు పెంచటం అనేది అభినందనీయం అందుకుగాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క కి బీసీ వెల్ఫేర్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ కి మహాత్మా జ్యోతిరావు పూలే ముసలమడుగు, వైరా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ముఖ్యంగా విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అకాల వర్షానికి ఆగమవుతున్న అన్నదాత




ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 01(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని అకాల వర్షం అన్నదాతకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది చాయ్ పెట్టినవానే శుక్రవారం ఉదయం కురిసిన వర్షానికి వరి ధాన్యం కుప్పలు తడిసి ముద్దయినది ప్రజలంతా దీపావళి పండగ సందడిలో ఉండగా సడన్ గా వర్షం రావడంతో ఏం చేయలేని పరిస్థితి ఏర్పడింది ఈ సందర్భంలో కురిసిన వర్షానికి వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఇంకా కాంటలు మొదలు కాకపోవడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వడ్ల ధాన్యం తడిసి ఆరుగాలం కష్టాన్ని కాపాడుకోవడానికి రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు వివిధ కేంద్రాల్లో ఆరబోష్ణ ధాన్యం వర్షపు నీటిలో కొట్టుకపోవడంతో రైతులు చేసేదేం లేక లవ్వు ఇవ్వమంటున్నారు కొంతమంది రైతులు ముందస్తుగా అప్రమత్తమై టార్పాలిన్ కవర్లు ధాన్యంపై కప్పి కాపాడుకోగా మరి కొంతమంది రైతులు సమయానికి ధాన్యం రాశుల వద్ద చేరుకోలేకపోవడంతో వారి ధాన్యం తడిసి ముద్దయింది తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని పరువు రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

### గోవర్ధనగిరి వద్ద ఘటన







జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 01:

దీపావళి పండుగ వేడుకలను కుటుంబ సభ్యులతో కలసి కలిసి ఆనందోత్సహాలతో జరుపుకోవాలని డ్యూటీ పనులను ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలు దేరిన ఇద్దరిని రోడ్డు ప్రమాద రూపంలో మృత్యువు కబలించింది. ఈ ఘటన వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి బస్టాండు సమీపంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన సంపత్ నారయణ రెడ్డి(56), జనగామకు చెందిన కడార్ల రవిం దర్(58) గోవర్ధనగిరి గ్రామ శివారులో ఉన్న మహేష్ ఫ్యాట్స్ అండ్ అయిల్స్ కంపెనీలో ఒకరు ఆఫీస్ అసిస్టెంట్ గా,మరొకరు సూపర్ వైజర్ పని చేస్తున్నారు. దీపావళి పండుగ కావడంతో డ్యూటీ పనులను త్వరగా ముగించుకుని కంపెనీ నుండి నారయణరెడ్డి తన ద్విచక్ర వాహనంపై రవిందర్ తో కలిసి గురువారం సాయంత్రం తమ ఇళ్లకు బయలుదేరారు. ఈ క్ర మంలో గోవర్ధనగిరి బస్టాండు సమీపంలో జాతీయ రహదారిపై ఉన్న యూ-టర్న్ వద్ద జనగామ వైపు వెళ్తుండగా, వరంగల్ న నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని కారు అతివేగంగా ద్విచక్ర వాహనంను ఢీ-కొంది. ఘటనలో ద్విచక్రవాహనం తో పాటు వాహనంపై ఉన్న నారయణ రెడ్డి, రవిందర్ రోడ్డుపై నుండి దూరంగా ఎగిరి పడిపోవడంతో ఇద్దరి తలలకు తీవ్రగాయాలు కావడం వల్ల అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ద్విచక్ర వాహనంను ఢీ-కున్న కారు హైదరాబాద్ వైపుకు వెళ్తే కోమల్ల టోల్ ప్లాజాకు సంబంధించిన సీసీ కెమెరాలో రికార్డు అవుతుందని గ్రహించిన కారు డ్రైవర్ అతి తెలివిగా వ్యవహరించి కారును వెనక్కు మలుపుకొని తిరిగి వరంగల్ వైపుకు వెళ్లినట్లు తెలుస్తుంది. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రఘునాథపల్లి సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ డి.నరేష్ తెలిపారు

## రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 17 ఉషు పోటీలకు కేజీబీవీ క్రీడాకారిని ఎంపిక

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -01(అక్షరం న్యూస్ )



అక్టోబర్ 29 వ తేదీ మంగళవారం రోజున ఫండస్ పాఠశాల కరీంనగర్ లో క్రీడా సమైక్య ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగిన అండర్ 17 ఉషు క్రీడలో ముస్తాబాద్ కేజీబీవి పాఠశాల కు చెందిన విద్యార్థినిలు -60 కేజీ విభాగంలో పూజ బంగారు పథకం -56 కేజీ విభాగం లో వర్షిత వెండి పథకం ను సాధించారు అని పాఠశాల పి ఈ టి స్వప్న తెలిపారు.బంగారు పథకాలు సాధించిన క్రీడాకారులు శనివారం 02 న మహబూబాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ ఉషు క్రీడా పోటీలలో పాల్గొంటారని పథకాలు సాధించిన, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిన క్రీడాకారినిని కోచ్ విక్రమ్, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, డి ఈ ఓ, డి వై ఎస్ ఓ రాందాస్, కే జి బి వి కో ఆర్డినేటర్ పద్మజ, ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సెక్రటరీ జనార్దన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఉషు అసోసియేషన్ సెక్రటరీ విద్య సాగర్ మరియు ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీధర్ గౌడ్, ఆల్ స్టైల్ కుంగ్ ఫు అసోసియేషన్ సెక్రటరీ పెద్ది రాజు, సీనియర్ చోటోకన్ కరాటే మాస్టర్ బుచ్చిబాబు, మన్నన్ లు అభినందించారు.

## డాక్టర్ చదువుతున్న బీద విద్యార్థికి

### కొండబోలు సురేష్ ఆర్థిక సహాయం కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్...

ఖమ్మం/వైరా నవంబర్ 1 (అక్షరంన్యూస్)



వైరా పట్టణం బ్రాహ్మణ పల్లికి చెందిన కాద్ర కిరణ్ అనే విద్యార్థి ఈ సంవత్సరం మెడికల్ ఎంట్రన్స్ లో ర్యాంకు సాధించి కరీంనగర్ ప్రతిమ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ లో సీటు సాధించాడు,ప్రైవేటు కళాశాల లో ఫ్రీ సీటైతే సాధించాడు కానీ హాస్టల్,పుస్తకాలు,ఇతర ఖర్చులు దాతల సహకారం వుంటే తప్ప భరిచే స్థితి లేదు,కిరణ్ పరిస్థితిని తెలుసుకున్న సోమవరం గ్రామానికి చెందిన ప్రముఖ ప్రవాస భారతీయులు వైరా మండలం లో బీద విద్యార్థుల చదువుల కై విరివిగా సహకరిస్తున్న కొండబోలు సురేష్ గారు మరియు వారి అక్కగారు కొండ బోలు లలిత గారు కిరణ్ కు ప్రతి సంవత్సరం రు 15000/- ఇస్తానని పేర్కొని ఈ సంవత్సరం పదిహేను వేల ను ఉపాద్యాయులు జీవి సూర్యప్రకాష్ రావు (సూర్యం)ద్వారా పంపించారు,ఈ మొత్తాన్ని వైరా లోని సిపిఎస్ పాఠశాల లో(గుట్ట బడి) మునిసిపాలిటీ వైస్ ముళ్ళపాటి సీతారాములు వైరా మండల అభివృద్ధి అధికారి శ్రీమతి పి సరస్వతి ,వైరా మండల విద్యాధికారి కొత్త పల్లి వెంకటేశ్వర్లు, కిరణ్ కు అందజేశారు..

## చిన్నారుల ను కాపాడుకుందాం - చిరు దివ్వ లు వెలిగిద్దాము...

### ఐద్వా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన మహిళలపై హింసను అరికట్టాలి..

### వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత, ఐద్వా పట్టణ కార్యదర్శి తోట కృష్ణవేణి ..

ఖమ్మం/ వైరా నవంబర్ 1 (అక్షరంన్యూస్)




వైరా:-మహిళలపై జరుగుతున్న హింస ను అరికట్టాలని చిన్నారులను కాపాడుకుందాం చిరు దివ్వలు వెలిగిద్దాం అంటూ అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత, ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి తోట కృష్ణవేణి మాట్లాడుతూ దేశం లో రోజు రోజుకు మహిళలు పై దాడులు పెరుగుతున్నాయి అని అన్నారు, మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా, చిన్నారులను కాపాడుకుందాం చిరుదివ్వలు వెలిగిద్దాం, అంటూ నినాదాలు ఇస్తూ కొవ్వొత్తులు వెలిగించి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా పట్టణ అధ్యక్షులు మాడపాటి సుజాత, నాయకులు గుమ్మా వెంకట సాయి లక్ష్మి,బత్తుల ప్రమీల, భూక్యా విజయ,బందెల అమృతం, తోట పద్మా, రవళి తదితరులు పాల్గొన్నారు

## వేద పాఠశాల విద్యార్థులకు వేద విద్యలో సర్టిఫికెట్..



ఖమ్మం/వైరా నవంబర్ 1 ( అక్షరంన్యూస్)

వైరా అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో ఉన్న శ్రీ భగవాన్ సత్యసాయి బాబా వేద పాఠశాల విద్యార్థులు తెలంగాణ రాష్ట్రం వేద విధ్వాన్మ 24 వ వేద పరీక్షల్లో ఖమ్మంలో ముగ్గురు పిల్లలు పాల్గొన్నారు విద్యార్థుల వారు నిర్వహించిన పరీక్షల్లో పాసైనారు. వైరా వేద పాఠశాల విద్యార్థులు సర్టిఫికెట్స్ అందుకున్నారు. ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ మాట్లాడుతూ వేద విద్యార్థులు వేద పాఠశాలకు చెందిన ఏ పరీక్షలు జరిగినా ఇష్టపడి చదివి ముందంజలో ఉండి వైరా వేద పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచిస్తూ పిల్లలను అభినందించారు అనంతరం దీపావళి వేడుకలు నిర్వహించారు. శ్రీ భగవాన్ సత్య సాయి బాబా వేద పాఠశాల వేద పాఠశాల పండితులు దుబ్బాక కుమార్ శర్మ జీఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యాంబాబు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు జిల్లా జాయింట్ క్యాబినెట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్లు ఉంద్రు వరలక్ష్మి పెనుగొండ ఉపేందర్ రావు మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు చింతోజు సీత కన్యధారి అనుమాయమ్మ దుబ్బాక రాధిక జ్యోతి మాదినేని నాగరాణి చింత నిప్పు వెంకటయ్య తదితరులు పిల్లలను ఆశీర్వదించారు.

# మాజీ సర్పంచ్ ముక్తార్ మృతి కుటుంబానికి తీరని లోటు టి జి ఐ డి ఎస్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 1 / అక్షరం న్యూస్

ఝరాసంఘం మండల్ మేదపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముక్తార్ ఇటీవల మృతి చెందిన విషయం తెలియగానే నేటి మధ్యాహ్నం టి జి ఐ డి ఎస్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ మ్యాదపల్లి గ్రామానికి వెళ్లి కీర్తిశేషులు ముక్తార్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ముక్తార్ మృతి తీరని లోటని కుటుంబ సభ్యులు వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు. మరియు తీన్మార్ మల్లన్న టీం నర్సింలు తల్లిగారు మృతి చెందిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన టి జి ఐ డి ఎస్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్. వారితోపాటు మాజీ సర్పంచ్ ముల్తానీ పటేల్ శ్రీకాంత్ అభిలాష్ రెడ్డి ఇక్బాల్ తదితరులు ఉన్నారు.

# సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి - శివప్రసాద్



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 1 / అక్షరం న్యూస్

ఝరాసంగం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా చేపడుతున్న సోయాబీన్ కొనుగోలు కేంద్రానికి జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది,ఇందులో భాగంగా సోయాబీన్ కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పక్కాగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కొనుగోలు ఇన్చార్జి కి సూచించడం జరిగింది,తేమ 12 శాతం కంటే తక్కువ ఉండేలా మరియు రాళ్లు, మట్టి, చెడిపోయిన, రంగు మారిన మొలకెత్తిన ముడుకుపోయిన ధాన్యం వీటన్నిటికి ప్రామాణికంగా ఉండేలా చూసుకోవాలని మరియు రైతులను ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించడం జరిగింది. అదే విధంగా మండల కేంద్రంలోని వివిధ ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది,ఎరువులు పురుగు మందుల సంబంధించిన రిజిస్టర్లు ఏప్పటికప్పుడు పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని డీలర్లను సూచించడం జరిగింది,ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ టెక్నికల్ ఏవో వినోద్ కుమార్ పాల్గొన్నారు..

## నల్ల బారిన తెల్ల బంగారం

- **కనీసం పెట్టుబడి రాని వైనం**
- **దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు...**
- **తమకు ప్రభుత్వమే ఆదుకోవాలని ఆ గ్రామాల రైతుల వేడుకోలు..**



సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 01 / అక్షరం న్యూస్

ఝరాసంగం మండలంలో ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంట చేతికి వచ్చే సమయంలో వరుణుడు ఒక్కసారిగా తమ ప్రతాపం చూపడంతో తెల్ల బంగార%శీ% నల్ల బంగారం గా తయారైంది పంట సాగు కోసం వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి పంట నువ్వు చావు చేసినప్పటికీ పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలు కురవడంతో పత్తి పంట నల్ల పారిపోయింది అంతేకాకుండా తమ పంటలపై ఎన్నో ఆశలు పెట్టుకొని పత్తి పంట ను సాగుచేశామని ఆయా గ్రామాల రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట తమ కళ్ళముందే చెడిపోవడంతో పంట సాగు కోసం తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలి కనీసం తడిసిన పత్తికి ప్రభుత్వం ఒక క్వింటాలుకు రూ 12, 000 చెల్లిస్తేనే తమ పంట సాగు కోసం తెచ్చిన అప్పులు కొంత మేరకు తీరుతాయన్న ఆశ ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం పత్తి ధర ఇప్పటికీ నిర్ణయించకపోవడం తో ఆయా గ్రామాల రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కేవలం మండలంలో పత్తి పంటను సుమారు 80 వేల ఎకరాలలో పత్తి పడను సాగు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. కావున పత్తి నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన పత్తి పంట రైతులను సర్వేలు నిర్వహించి రైతులకు తగిన న్యాయం జరిగే విధంగా ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఆయా గ్రామాల రైతులు వేడుకుంటున్నారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే నష్టపోయినా రైతులను తక్షణమే ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

# అపోహలు నమ్మకండి, కాంగ్రెస్ పాలన పై నమ్మకం ఉంచండి.

**మండల సీనియర్ నాయకులు ముళ్ళపూడి..**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ నవంబర్ 1/ అక్షరం న్యూస్:-

సుస్థిర పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్ష నాయకులు చేసే అపోహలు నమ్మవద్దని అనునిత్యం ప్రజా సమస్యలను తెలుసుకుని తక్షణమే పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం ఉంచాలని దమ్మపేట మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు తెలంగాణ సాధన పోరాట యోధుడు అంతర్ జాతీయ ఉత్తమ సేవా అవార్డు గ్రహీత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. గత ప్రభుత్వ పాలన నచ్చకే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఇంతటి ఘన విజయాన్ని చేకూర్చారని తెలంగాణ రాష్ట్రమంత్రులు, శాసనసభ్యులు అనునిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి యొక్క సమస్యలు పరిష్కారం దిశగా అడుగులు వేస్తుంటే ఓర్వలేక లేనిపోని నిందలు వేస్తున్నారని, రానున్న పది సంవత్సరాల కాలంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని ఆయన తెలిపారు.

# తన ముఖ్య అనుచరుడైన దొడ్డ ప్రసాద్ ను పరామర్శించిన మంత్రి తుమ్మల...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ నవంబర్ 1/ అక్షరం న్యూస్

దమ్మపేట మండల పరిధిలోని శ్రీరాంపురం గ్రామానికి చెందిన మంత్రి అనుచరుడైన దొడ్డ ప్రసాద్ ఈ మధ్యకాలంలో అనారోగ్యానికి గురి అయ్యి హైదరాబాదులోని చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు బంజారాహిల్స్ లో హాస్పిటల్ కి చేరుకొని ముఖ్య అనుచరుడను ఆరోగ్యం యొక్క యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పర్యవేక్షణలో ఉన్న వైద్యులను వైద్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని మెరుగైన వైద్యం అందించాలని ఆయన వైద్యులకు సూచించారు.

# కాంగ్రెస్ బిఆర్ఎస్ దొందు దొందే..

**-ఆరు గ్యారంటీలపై రేవంత్ రెడ్డి పాదయాత్ర చేయాలి**

**-కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ నవంబర్ 1 (అక్షరం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కి ఇప్పుడు అమలు పరచడంలో విఫలమైందని కరీంనగర్ బిజెపి పార్లమెంటు సభ్యుడు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో పర్యటించిన బండి సంజయ్ స్థానిక బీజేపీ నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలకు ముందే రాజకీయాలు చేసి ఆ తరువాత అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో అందరితో కలిసి పనిచేసేందుకు సిద్ధమని అన్నారు. గత ప్రభుత్వం ఎంతో మూర?ంగా ప్రవర్తించి అభివృద్ధి కి సహకరించలేదని మండిపడ్డారు. మూసీ పునరుజ్జీవంపైన సీఎం పాదయాత్ర చేస్తానంటున్నాడు ఇప్పుడేమో కేటీఆర్ కూడా రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ ఈ రెండు పార్టీలు దొందు దొందేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. 6 గ్యారంటీల పేరుతో ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చాక మోసం చేసిన రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ లపై పాదయాత్ర చేయాలని డిమాండ్ చేశారు. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రజలను అడుగడుగునా మోసం చేసినది అన్నారు. మీ ఇద్దరూ చేయాల్సింది పాదయాత్ర కాదు, మోకాళ్ల యాత్ర అంటూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి చేతనైతే 6 గ్యారంటీలపై పాదయాత్ర చేయాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలనెలా రూ.2500, రెండు లక్షల ఉద్యోగాలు, ఉద్యోగులకు 5 డీఏలు పెండింగ్ లో ఉన్నా ఇవ్వకుండా హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఫీజు రీయంబర్స్ మెంట్ ఇవ్వకుండా కాలేజీలు మూసివేసే పరిస్థితి ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. సంక్షేమ పథకాలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని,యుద్ధ ప్రాతిపదికన ప్రజలకిచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట్ జిల్లా అధ్యక్షులు గంగిడి మోహన్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజి రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్, నాయకులు బత్తిని స్వామి, కొలనూర్ ముత్తాక్కా, మధుసూదన్ రెడ్డి, ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి, మ్యాకల మల్లేష్, పున్ని సంపత్, తిప్పరపు శ్రవణ్, భూమల్ల అనిల్, మామిడి హరీష్, అమ్ముల అశోక్ లతో పాటు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి రిటైర్డ్ వెటరన్ క్రీడాకారుడు ముఖీదుకు సన్మానం చేసిన విశ్రాంత ఉద్యోగులు



జ్యోతి నగర్ నవంబరు 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి గోదావరి భవన్ లో, ఎన్టీపీసీ రిటైర్డ్ఉద్యోగి వెటరన్ క్రీడాకారుడు ఏం ఏ . ముఖి ద్ ను విశ్రాంత ఎన్టిపిసి ఉద్యోగుల సంఘం నాయకులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఆయన యొక్క క్రీడల విశిష్ట సేవలను మరియు కార్మికుల హక్కులను కాపాడడంలో ఆయన సేవలను గుర్తించి ఈ కార్యక్రమం నిర్వహించారు.డి. రవికుమార్ అధ్యక్షతన చీఫ్ గెస్ట్ గా ఎస్.ముత్యాలు , ఏ. రామ్ కిషన్ రామ్ నారాయణ కార్మిక నాయకుడు బండారి కనకయ్య ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. సన్మాన పత్రంతో సత్కరించారుఇట్టి కార్యక్రమానికి ఆయన మిత్రులైన దుర్గం నరసయ్య, సురేందర్,ఏం. రమేష్జి. సత్యనారాయణ ఆర్. రమేష్ ,ఈ. హనుమంతరావు,డి. లింగారావు,కె. సంజీవరావు జిగురు ఐలయ్య ఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన పడమటి శ్రీధర్ రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 01/ అక్షరం న్యూస్ : చీకటి చీల్చుకుంటూ కొత్త వెలుగులోకి అడుగు పెడుతున్న రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు పడమటి శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# సదర్ ఉత్సవాలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయి

**- రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 01/ అక్షరం న్యూస్ : సదర్ ఉత్సవాలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కోకాపేట్ లో నిర్వహించిన సదర్ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడిపశువులను పూజించే గొప్ప సాంస్కృతి మన భారతదేశంలో ఉందని అన్నారు. ఈ గొప్ప సాంస్కృతిలో భాగంగా యాదవ సోదరులు దున్నపోతులను పూజలు చేయడం సంతోషకరమన్నారు. ఈ పండుగ వాతావరణంలో దున్నపోతులను కొలవడం, ఆటపాటలతో ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించడం కనులు పండుగగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సీనియర్ నాయకులు అంజన్, డివిజన్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్, రాజేష్, కోకాపేట్ యాదవ్ కమిటీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

# ముగిసిన పీఏసీఎస్ ఎన్నికలు




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 01/ అక్షరం న్యూస్

నార్సింగి మున్సిపాలిటీ ఖానాపూర్ లో పీఏసీఎస్ ఎన్నికలు నిర్వహించారు. అధికారుల సమక్షంలో ఈ ఎన్నికలను నిర్వహించారు. మొత్తం తొమ్మిది మంది డైరెక్టర్లు పాల్గొన్నారు. ఐదు మంది డైరెక్టర్లు టి.కృష్ణ చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా లంకల అశోక్ రెడ్డిలను తమ ఓటు ద్వారా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్లు జి.శివారెడ్డి, జి.అమరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, గండయ్య, ఖానాపూర్ మాజీ సర్పంచ్ నరసింహ, ఇతర నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమెడ దూరంలో దమ్మపేట బస్టాండ్..






### మండల పరిధిలో రాజకీయ దురంధరులు ఉన్న పట్టించుకోని వైనం..

### శిధిలావస్థలో బస్టాండ్..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం / నవంబరు ఒకటి / అక్షరం న్యూస్ :-

తెలంగాణ రాష్ట్రంలోనే దమ్మపేట మండలానికి ఓ ప్రత్యేకమైన గుర్తింపు కాంగ్రెస్ గవర్నమెంట్ లో ఉంది అనేది జగమెరిగిన సత్యం. దానికి కారణం లేకపోలేదు మండల పరిధిలోని గండుగలపల్లి గ్రామంలో సాక్షాత్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు, మరియు అశ్వరావుపేట శాసనసభ్యులు ఒకే ఊరు కావడం. ఇంతటి రాజకీయ చరిత్ర కలిగిన నాయకులు ఉండి కూడా మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ కనీస సౌకర్యాలు కోల్పోవడం, విద్యుత్ సరఫరా కు కూడా నోచుకోకపోవడం పట్ల మండల ప్రజలు పెదవి విరుస్తున్నారు. 1994లోఅప్పటి సత్తుపల్లి శాసనసభ్యులు జలగం ప్రసాద్ రావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. కొన్ని రోజులు బాగానే జరిగిన ప్రభుత్వాలు, మంత్రులు మారేసరికిపాపం బస్టాండ్ కు దుస్థితి ఏర్పడింది. మొన్నటి వరకు దమ్మపేట మండల కేంద్రంలో బస్టాండ్ అనేది ఒకటి ఉన్నదని మండల ప్రజలు మరిచిపోయారు. కానీ ఈ మధ్యకాలంలో శాసనసభ్యులు జారేఆదినారాయణ ఆధ్వర్యంలో మళ్లీ బస్సులు రావడం మొదలు పెట్టాయి. అంతవరకు బాగానే ఉన్నా కనీస



సౌకర్యాలు కూడా నోచుకోలేని పరిస్థితి, ఎడతెరిపి లేకుండా నాలుగు రోజులు వర్షం పడితే కూలిపోయే దుస్థితినెలకొంది. రాత్రి వేళల్లో కనీసం విద్యుత్ లైట్లు కూడా లేకపోవడం, అసలు విద్యుత్ సరఫరాకూడా లేకపోవడం మన నాయకులకు ప్రజల పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనం. పేరుకు ఆకారంలోనే ఉన్న బస్టాండు, ప్రయాణికులు ప్రయాణం కొనసాగించేది బస్సులు ఆగేది రోడ్డుపైనే. మంత్రులు, ప్రజా ప్రతినిధులు గాలికి వదిలేసిన సంబంధిత ఆర్టీసీ అధికారులు కూడా పట్టించుకోకపోవడం కడువిడ్డూరంగా మారింది. కనీసం బస్టాండ్ కి వచ్చే ఆదాయం కూడా ఖజానాలో నింపుకుంటున్నారే తప్ప ఆ వచ్చే ఆదాయంతో అయిన బాగు చేపించాలనే ఆలోచన కూడా లేకపోవడం చాలా బాధాకరమైన విషయం అని ప్రజలు బాహటంగానే విమర్శిస్తున్నారు. బస్టాండ్ఆవరణలోని షాపులలో వచ్చే అద్దెలే కాక, కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న బస్టాండ్ పై టవర్ కూడా కట్టారు. దానిపై వచ్చే ఆదాయంతో సహా స్వాహా చేస్తున్నారు అనే ఆరోపణలు లేకపోలేదు. పగలే ప్రయాణికులు రాకపోవడంతో రాత్రి అయ్యే సరికి అసాంఘిక కార్యకలాపాలకు తెరలేస్తుంది. రాత్రి పది గంటలు దాటిన తర్వాత ఈ ప్రాంతంలో జనసంచార%శీ% ఉండకపోవడంతో అసాంఘికం పేట్రేగిపోతుంటుంది. ఈ బస్టాండ్ గురించి స్థానిక ప్రజలు మంత్రులకు, శాసనసభ్యులకు,పట్టణ నాయకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా అరణ్య రోదన మిగులుతుంది తప్ప రోడ్డుపై వెళ్లే మంత్రివర్యులు కానీ,శాసన సభ్యులు కానీ ఒక్కసారి కూడా కన్నెత్తి చూడలేదంటే ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక దిక్కు తోచని స్థితిలో ప్రయాణికులు ఉన్నారు. ఇకనైనా ఇంతటి దయనీయ పరిస్థితుల్లో ఉన్న బస్టాండ్ పై దృష్టి సారించి కనీసం దాని పై వచ్చే ఆదాయంతోనైనా విద్యుత్ సరఫరా ఏర్పాటు చేసి విద్యుత్ లైట్లు అమర్చి, శిధిలావస్థలో ఉన్న బస్టాండ్ బాగుపరుస్తారని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## పిల్లల సంరక్షణకు పక్కా చర్యలు.....

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- వద్యా సంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీల ఏర్పాటులి
- పిల్లల సంరక్షణపై తీసుకుంటున్న
- చర్యలను సమీక్షించిన అదనపు కలెక్టర్

ఖమ్మం/ తల్లాడ నవంబర్ -01 (అక్షరంన్యూస్)

పిల్లల సంరక్షణకు పక్కా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పిల్లల సంరక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి సంబంధించిన అధికారులతో సమీక్షించారు.జిల్లాలో పిల్లల సంరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలను ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షిస్తున్నట్లు, గత 3 నెలలుగా తీసుకున్న చర్యల వివరాల నివేదికను అధికారులు వివరించారు.

ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,లి జిల్లాలోని విద్యా సంస్థలలో మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యా సంస్థలో డ్రగ్స్ నిర్మూలన కోసం విద్యాశాఖ, సంక్షేమ శాఖ, వైద్యశాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో యాంటి డ్రగ్ యాక్షన్ కమిటీలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఫోక్సో కేసుల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోక్సో కేసుల ఫైలింగ్, వైద్యుల నివేదికల సేకరణ పక్కాగా జరగాలని అన్నారు. జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు చిన్నారి కార్యక్రమ అమలుపై సర్క్యులర్ జారీ చేయాలని విద్యాశాఖ అధికారికి అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు పనిచేస్తే వారిని గుర్తించి వెంటనే పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాల్య వివాహాల నివారణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలనీ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కెవిబి. రెడ్డి, స్కోప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ప్రసాద్, జాగృతి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ ఆర్డీవో ని సన్మానించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మ /తల్లాడ నవంబర్ 1( అక్షరంన్యూస్)

ఇటీవలి బదిలీల్లో ఖమ్మం రెవిన్యూ డివిజనల్ అధికారిగా పనిచేస్తూ, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా బదిలీపై వెళ్లిన జి. గణేష్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సన్మానించి, జ్ఞాపిక ను అందజేశారు.ఎన్నికలు, వరదల సందర్భంగా సమర్థవంతంగా పనిచేసి, ఉత్తమ సేవలు అందించారని, ఖమ్మం ఆర్డీవోగా గణేష్ అందించిన సేవలను కలెక్టర్ కొనియాడారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిఆర్వో రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, కలెక్టరేట్ ఏవో అరుణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు తదితరులు ఉన్నారు.

## సభ్యులు సంఘ సేవలను సద్వినియోగించుకోవాలి - అధ్యక్షుడు సూర్యనారాయణ




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 01/ అక్షరం న్యూస్ : పొదుపు సభ్యులు సంఘ సేవలను సద్వినియోగం చేసుకునేలా పాలకవర్గం చొరవ చూపాలని మార్కండేయనగర్ లోని సత్యసాయి పరస్పర సహాయక సహకారం పొదుపు సంఘం లిమిటెడ్ అధ్యక్షుడు పగిడిమర్రి సూర్యనారాయణ అన్నారు. ప్రతి సభ్యుడు, సభ్యురాలు తమ కుటుంబ అవసరాలకు సంఘం నుంచి పొందే అప్పుతో పాటు ప్రతి నెల చేసే పొదుపు విషయంలో నిక్కచ్చిగా సంఘ నియమాలు పాటించాలన్నారు. బయట అప్పులు చేసి నష్టపోవాల్సిన పరిస్థితులు రావని ఆయన తెలిపారు. సంఘం 25వ వసంతంలోకి అడుగుపెట్టిన సత్యసాయి పరస్పర సహాయక సహకారం పొదుపు సంఘం కార్యాలయంలో దీపావళి పర్వదినోత్సవ వేడుకలను పురష్కరించుకుని పాలకవర్గ సభ్యులతో కలసి ఆయన ధనలక్ష్మీ పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించి, పాలకవర్గ సభ్యులతో కలసి తారాజువ్వలు వెలిగించి దీపావళి వెలుగుల సంబురాలు చేపట్టారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు సంఘాబివృద్ధికి అందిస్తున్న తోడ్పాటు మరింత పెంచాలని ఆయన కోరారు. ప్రతి పొదువు సభ్యుడు, సభ్యురాలు గతంలో మాదిరి ప్రైవేట్ బ్యాంకుల, ఫైనాన్స్ ల పై ఆధారపడే దోరణి పూర్తిగా అరికట్టి సామూహికంగా సంఘం ద్వారా కావలసిన రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రణాళికబద్దంగా ముందుకు వెళున్నామన్నారు. పాలకవర్గ సభ్యులకు మిఠాయిబాక్స్ తో పాటు అమ్మవారి ఆశీర్వాదంగా వెండి బిళ్లలను సంఘ ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్ తో కలసి ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారులు గద్దె క్రిష్ణ, ఏర్వ సత్యనారాయణ, పగిడిమర్రి వాసు, ఉపాధ్యక్షుడు మునగపాటి విష్ణు, సహాకార్యదర్శి కర్నాటి శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు విడెం రమేష్, శిరందాను నరేందర్, గంజి ధనంజయ్, బాత్కు విజయ్ కుమార్, బూసం భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిసి రెడిమిక్స్ ప్లాంట్‌ను తొలగించాలి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 01/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపల్ పరిధిలో నిబంధనలను అతిక్రమించి ఏర్పాటు చేసిన రెడిమిక్స్ ప్లాంట్‌ను తొలగించాలని ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు అందె లక్ష్మణ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు కాలుష్య నియంత్రణ మండలిని కలిసి సమస్యను వివరించారు. వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. దాదాపు 15 వేల మంది జనాభా గల మై హోమ్ అవతార్, హాల్ మార్క్ విసీనియా గృహ సముదాయాల సమీపంలో అనుమతులు లేకుండా బిల్డర్ వాసవి అట్లాంటిస్ పేరుతో క్యాప్టివ్ రెడీ మిక్స్ ప్లాంట్ తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు పర్మిషన్ ఇవ్వగా ప్రస్తుతం ఆర్డిసి కాంక్రీట్ ప్రైవేట్ లిమిటెడ్ వారు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అనుమతులకు వ్యతిరేకంగా చుట్టుపక్కల ఉండే ప్రజానీకానికి కాలుష్యం వెదజల్లుతుందన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని, రెడీ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ పునరుద్దరణ కారణంగా చిన్న పిల్లలు, వృద్దులు నానా రకాల అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. భారీ వాహనాల రాక పోకల దృష్ట్యా ఉన్న రహదారి కాస్తా పూర్తిగా దెబ్బ తిన్నందు వల్ల ప్రస్తుతం చిన్న పిల్లల పాఠశాల వాహనాలు సైతం తిరుగలేక పిల్లలు, పెద్దలు అందరూ నరక యాతన పడుతున్నారని అన్నారు. అయినా అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం బాధకరమని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి షేక్ ఆరీఫ్ మొహమ్మద్, ఉప కార్యదర్శి బొమ్ము ఉపేందరనాద్ రెడ్డి, స్థానిక నివాసులు గౌతం కృష్ణ, హాసీం, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కు దీపావళి శు భాకాంక్షలు తెలిపిన మణికొండ కౌన్సిలర్లు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 01/ అక్షరం న్యూస్ : దీపావళి ఉత్సవాలు అందరిలో నూతన ఉత్సాహాన్ని తీసుకురావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఆకాంక్షించారు. దీపావళి వేడుకలను పురస్కరించుకొని మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో కౌన్సిలర్లు కే.రామకృష్ణ రెడ్డి, బుదోళ్ల కావ్య శ్రీరాములు, శైలజ, యాలాల లావణ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శించిన అదనపు కలెక్టర్ కిరణ్మయి

### ధాన్యం కుప్పలు పోసి 20రోజులైన తూకం వేయడం లేదని అధికారులను ప్రశ్నించిన రైతులు

కరీంనగర్ /చిగురుమామిడి/నవంబర్ 01(అక్షరం న్యూస్)

చిగురుమామిడి,సుందరగిరి, బొమ్మనపల్లి,ఇందుర్తి,గుణుకులపల్లి తదితర గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రోజు జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్మయి అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు సెంటర్లను సందర్శించి రైతులతో మాట్లాడారు.రైతులు తూర్పార పట్టిన నాణ్యమైన వరి ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని వారు స్పష్టం చేశారు.వెంటనే యుద్ధ ప్రాతిపదికన వరి ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలని,మిల్లుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియజేయాలని నిర్వాహకులకు సూచించారు. సెంటర్ల వద్ద ఉన్న రిజిస్టర్ లను పరిశీలించి ప్రతిరోజు వచ్చిన వరి ధాన్యాన్ని రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు.రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసే ఆలోచన ఉందా లేదా అని రైతు బద్దం మల్లారెడ్డి, మంద శ్రీనివాస్,శ్రీమూర్తి వెంకన్న,రమేష్,పిట్టల కనుకవ్వలు ప్రశ్నించారు.కొనుగోలు సెంటర్ వద్దకు ధాన్యం తీసుకువచ్చి 20రోజులు గడుస్తున్న ఇప్పటివరకు కొనుగోలు చేయడం లేదని,దీంతో దళారులకు విక్రయించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని పలువురు రైతులు అడిషనల్ కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. వరి ధాన్యాన్ని తూర్పార పట్టాలంటే యంత్రాలు సరిపోవని, వరి ధాన్యం గతంలో ఎప్పుడు కూడా తూర్పార పట్టలేదని ఇప్పుడు కొత్త నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులు గురి చేయటం తగదని రైతులు స్పష్టం



చేశారు.ప్రభుత్వానికి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ఆలోచన ఉందో లేదో స్పష్టం చేయాలని రైతులు అధికారులను ప్రశ్నించారు.లేనిపోని నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేయాలని చూడటం సరైనది కాదన్నారు.ఎన్నికలకు ముందు 500రూపాయల బోనస్ వరి ధాన్యానికి ఇస్తామని చెప్పి,అధికారులకు వచ్చాక కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని మోసం చేయడం ఎంతవరకు సమంజసం అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి, ఐకెపి ఎపిఎం మట్టెల సంపత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,సింగిల్ విండో సీఈవో నరసయ్య, కాంగ్రెస్ నాయకులు పూదరి వేణుగోపాల్ ,పలు శాఖల అధికారులు,తదితరులు ఉన్నారు.

## దళిత ఆత్మీయసభకు తరలిరండి



నియోజకవర్గ కన్వీనర్ లింగాల సాయన్న

కరీంనగర్/చిగురుమామిడి/నవంబర్ 01 (అక్షరం న్యూస్)

నియోజకవర్గ దళిత సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 12న హుస్నాబాద్ లోని కేజేఆర్ గార్డెన్ లో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించ తలపెట్టిన ఆత్మీయసభకు ఎస్సీలందరూ పెద్ద ఎత్తున తరలి రావాలని దళిత సంఘాల ఐక్యవేదిక నియోజకవర్గ కన్వీనర్ లింగాల సాయన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంలో దళిత సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కన్వీనర్ లింగాల సాయన్న మాట్లాడుతూ దళితుల ఆత్మీయ సమ్మేళనంలో ఇటీవల జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా కేడం లింగమూర్తి తో పాటు, "పొట్టేల్" మూవీలో నటించిన కళాకారులను ఘనంగా సన్మానించ నున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని దళితుల ఐకమత్యాన్ని చాటుటకు ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సమ్మేళనానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొంటారని పేర్కొన్నారు. దళితులు అధికంగా ఈ సమ్మేళనంలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గౌరవ సలహాదారులు మంద ధర్మయ్య, కోఆర్డినేటర్ ముక్కెర సంపత్ కుమార్, దళిత నాయకులు సాంబరి కొమురయ్య, మామిడి అంజయ్య, బెజ్జంకి లక్ష్మణ్, బెజ్జంకి అంజయ్య, బోయిని శ్రీనివాస్, బోయిని బాబు, కొడముంజ రవీందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సైనిక సంక్షేమ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



నిర్మాణ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్...

ఖమ్మం /తల్లాడ నవంబర్1 (అక్షరంన్యూస్)

సైనిక సంక్షేమ భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచి, భవనాన్ని అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయం సందర్శించి, భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు.భవనంలోని ప్రతి అంతస్తు కలియ తిరిగి పూర్తయిన పనులు, మిగులు పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. లిఫ్ట్ సామర్థ్యం, పనులన్ని ఎప్పటిలోగా పూర్తి చేసేది అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవన ప్రవేశం రెండు వైపులా వుండేలా చర్యలు తీసుకోవాలని, భవనం పైన చిన్న చిన్న కార్యక్రమాలు జరుపుకునేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ అన్నారు. మొదటి, రెండు అంతస్తులో చిన్న చిన్న పనులు వెంటనే పూర్తి చేసి అప్పగించాలన్నారు. అధికారులు పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్, అధికారులు తదితరులు ఉన్నారు.

## తప్పిదాలకు తావులేకుండా పక్కాగా ఇంటింటి సర్వే... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఇంటింటి సర్వే సన్నద్ధతపై నియోజకవర్గ బాధ్యులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్...**



ఖమ్మం/ తల్లాడ నవంబర్10 (అక్షరంన్యూస్)

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ఈ నెల 6 వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాగా నిర్వహించేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి నియోజకవర్గ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా నివాస ప్రాంతాలలో ఇళ్ల జాబితాల రూపకల్పన త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సర్వేకు కావాల్సిన ఎన్యుమరేటర్ల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సర్వేకు సంబంధించి బ్యాగులు, స్టేషనరీ సామాగ్రి సేకరణ వెంటనే పూర్తి చేయాలన్నారు.

ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా పక్కా పరిశీలనతో హౌస్ లిస్టింగ్ చేయాలని, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా మున్సిపల్ పట్టణాల పరిధిలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. సర్వే కోసం ఎన్యుమరేషన్ బ్లాక్ లోని ప్రతి ఇంటికి క్రమానుగత సంఖ్యను కేటాయించాలని, ఇళ్ల జాబితా పక్కాగా రూపొందితే సర్వే సమగ్రంగా చేపట్టబడుతుందని అన్నారు. నిర్దేశిత సర్వే ప్రణాళికను అనుసరిస్తూ మూడు రోజుల్లోపు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా డూప్లికేషన్ లేకుండా హౌస్ లిస్టింగ్ చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటిస్తూ జిల్లాలో సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 6వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటింటి సమగ్ర సర్వే ప్రక్రియపై ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. శిక్షణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. డాటా నమోదుకు ఆపరేటర్లను సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రక్రియలో తప్పిదాలు జరగకుండా పర్యవేక్షణ అధికారులు అన్ని స్థాయిల్లో సూపర్ చెక్ చేపట్టాలని కలెక్టర్ అన్నారు.

ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, డిప్యూటీ జెడ్పి సిఇఓ నాగలక్ష్మి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, జిల్లా వైద్య శాఖ అధికారి సోమశేఖరశర్మ, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సంక్షేమానికి చర్యలు..





**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

డ్రైవర్లకు 5 లక్షల భీమా కల్పనకు కృషిలి

ఖమ్మం /తల్లాడ నవంబర్ 1( అక్షరంన్యూస్)

ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం తరఫున అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శుక్రవారం కలెక్టర్, పాత డిఆర్డీఏ కార్యాలయ సందర్శన సందర్భంగా కార్యాలయ ఆవరణలో ఉన్న ఆటో డ్రైవర్ల వద్ద ఆగి, వారితో ఆర్థిక స్థితిగతులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఆటో డ్రైవర్లతో వారు ఎక్కడి నుండి ఎక్కడికి ఆటో నడిపేది, స్వంత లేదా కిరాయి ఆటో, రోజువారి సంపాదన, పిల్లలు ఏం చదువుతున్నది, ఎక్కడ చదువుతున్నది అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి గుర్తించిన ఆటో అడ్డాల వద్ద అవకాశం ఉన్న చోట కార్పోరేషన్ ద్వారా టాయిలెట్ల నిర్మాణం చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో ఆటో డ్రైవర్లకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని కలెక్టర్ అన్నారు.

నగరంలోని ఆటో డ్రైవర్లకు 5 లక్షల రూపాయల



భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని, డ్రైవర్ మరణించినా, ప్రమాదం బారిన పడిన, వైకల్యం వచ్చిన ఈ భీమా ఉపయోగపడుతుందని, దీని కోసం డ్రైవర్లు ప్రతి సంవత్సరం 500 రూపాయల వరకు చెల్లించాలని, దీనితో ప్రతి ఆటో డ్రైవర్ కు భీమా సౌకర్యం ఉండే విధంగా చర్యలు చేపడతామని అన్నారు.

ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం తరపున ఎటువంటి సంక్షేమ పథకాలు వర్తిస్తాయి, వాటిని ఎలా పొందాలి, ఆరోగ్య సమస్యలు వస్తే ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్, సీఎం సహాయ నిధి మొదలగు పథకాలను ఎలా వినియోగించుకోవాలి అనే అంశంపై అధికారులు అవగాహన కల్పిస్తారని కలెక్టర్ అన్నారు.

ఒక కాలు లేని దారేడు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కొల్లు శ్రీనివాస రెడ్డిని కృత్రిమ కాలు గురించి అడిగారు. బరువు ఎక్కువగా ఉండడంతో కృత్రిమ కాలు అమర్చుకోలేదని తెలుపగా, కలెక్టర్ వివరాలు తెలుసుకొని, తేలికైన కృత్రిమ కాలు అమర్చుకోవాలన్నారు. ఆటో గేర్లు, నడిపే విధానం గురించి కలెక్టర్ ఆటోలో కూర్చొని పరిశీలించారు.

ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని, ఒకసారి ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించాలని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కలెక్టర్ కోరారు. జిల్లా మంత్రితో సమన్వయం చేసుకుంటూ రాబోయే రోజులలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేస్తామని అన్నారు.

ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అధికారులు, తదితరులు ఉన్నారు.

## నవంబర్ 5న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు హాజరై అభిప్రాయాలు తెలపాలి ....

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**నవంబర్ 5న ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి కమీషన్ ప్రతినిధుల బృందంచే ప్రజాభిప్రాయ సేకరణ...**



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 1 (అక్షరంన్యూస్)

నవంబర్ 5న ఉదయం 10 గంటల నుండి .సాయంత్రం 4 గంటల వరకు ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి కమీషన్ ప్రతినిధుల బృందంచే నిర్వహించు ప్రజాభిప్రాయ సేకరణలో ఉమ్మడి ఖమ్మం (ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం) జిల్లాలకు చెందిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజలు పాల్గొని తమ అభిప్రాయాలను తెలపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన, అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో కమీషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బిసి వెల్ఫేర్ కమీషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ చేయనున్నట్లు, అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ ఆరు సెట్లను తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్ధనలు, సలహాలు, ఆక్షేపణలను కమీషన్ కు నివేదించవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మార్కెటింగ్ శాఖ వాట్సాప్ నెంబర్ 8897281111 ద్వారా పత్తి వివరాలు ....

**జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్**



ఖమ్మం /తల్లాడ నవంబర్ 1 (అక్షరంన్యూస్)

రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోలు సంబంధిత సేవలను అందించేందుకు మార్కెటింగ్ శాఖ ద్వారా వాట్సాప్ నెంబర్ 8897281111 ప్రారంభించడం జరిగిందని, దీని ద్వారా క్రాప్ బుకింగ్ లో ఉన్న డేటాను,అమ్మకం విస్తీర్ణం, పత్తి సాగు అర్హత, తక్ పట్టి వివరాలు, సి.సి.ఐ. సెంటర్ నందు వేచి యుండు సమయం, కొనుగోలు వివరాలు మొదలుగునవి తమ ఇంటి వద్ద నుండే తెలుసుకోవచ్చని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ఖమ్మం, మధిర, నేలకొండపల్లి, వైరా, మద్దులపల్లి మార్కెట్ పరిధిలో 9 జిన్నింగ్ మిల్లులలో సి.సి.ఐ. ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ పత్తిని కొనుగోలు చేయడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా అక్టోబర్ నెల ఆఖరు వరకు 173.94 మెట్రిక్ టన్నుల పత్తిని 85 మంది రైతుల నుండి సీసీఐ కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులు కనీస మద్దతు ధర పొందాలంటే పత్తి తేమ శాతం 8 నుండి 12 మధ్యలో ఉండే విధంగా చూసుకోవాలని, పత్తిలో నీరు చల్లుకొని సీసీఐ కేంద్రాలకు తీసుకొని రాకూడదని, విడిగా, లూజుగా తీసుకు రావాలని, దీని వలన పత్తి నాణ్యత పెరుగుతుందని, బస్తాల యొక్క ఎగుమతి, దిగుమతి అయ్యే ఖర్చులు తగ్గడంతో పాటు సమయం ఆదా అయి తొందరగా అమ్మకాలు పూర్తి అవుతాయని తెలిపారు. అలాగే రైతులు అందరూ ఒకేసారి కాకుండా దశలవారీగా పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, పూర్తిగా ఆరిన పత్తిని అమ్మకానికి తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకుని వచ్చే సందర్భంలో ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డుతో లింక్ అయిన మొబైల్ నెంబరును తప్పక వెంట తీసుకొని రావాలని ఎం.ఏ. అలీం ఆ ప్రకటనలో కోరారు.

## హెూంగార్డు ఆఫీసర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాం...

**పోలీస్ శాఖలో క్రమశిక్షణ, సమయపాలన చాల ముఖ్యం .**

**హెూంగార్డు ఆఫీసర్ల ఆత్మీయ సమావేశంలో పోలీస్ కమిషనర్...**



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 1 (అక్షరంన్యూస్)

పోలీసుశాఖలో విధులు నిర్వహించే హెూంగార్డు ఆఫీసర్ల సమస్యలు పరిష్కారించేందుకు కృషి చేస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. శుక్రవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ కళ్యాణ మండపంలోహెూంగార్డు ఆఫీసర్ల శాఖపరమైన సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు ముఖముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హెూంగార్డు ఆఫీసర్లను ఉద్దేశించి పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...పోలీస్ శాఖలో కీలకమైన భాధ్యతలు నిర్వహిస్తున్న హెూంగార్డు ఆఫీసర్ల సమస్యలను తన పరిధిలో చేయగల సమస్యలను వెంటనే పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా రావలసిన ఇతర సమస్యలపై ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారిస్తామన్నారు.శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు, విధినిర్వహణలో పోలీసులకు సహాయకారిగా ఉండే హెూంగార్డు ఆఫీసర్లకు వ్యక్తిగత క్రమశిక్షణ, సమయపాలన చాల ముఖ్యమని అన్నారు. హెూంగార్డులు తన దృష్టికి తీసుకొచ్చిన హాస్పిటల్ ట్రిట్మెంట్ లో రాయితీ, కాలేజ్ ఫీజులలో రాయితీల కోసం సంబంధిత యాజమాన్యంతో మాట్లాడి పరిష్కారిస్తామని హమీ ఇచ్చారు. పోలీస్ శాఖలోభాధ్యతయుతమైన విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు ఆఫీసర్లు తమ సమస్యల పరిష్కారానికి సరైన మార్గంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో నిబంధనలు అతిక్రమించి క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడవద్దని సూచించారు. హెూంగార్డు విభాగం నియమ, నిబంధనలు ఈ సందర్భంగా వివరించారు. ఆనంతరం హెూంగార్డు ఆఫీసర్ల విశ్రాంతి కోసం నిర్మిస్తున్న బ్యారక్ ను సందర్శించి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా హెూంగార్డు ఆఫీసర్లు పోలీస్ కమిషనర్ కి విన్నతుల పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన పోలీస్ కమిషనర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తమని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, ఎస్బీ ఏసీపీ సాంబరాజు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), నవంబరు 01: మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 40వ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేం ద్రంలోని ఆమె విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అనేక సంస్కరణలు చేసిన ఇందిరా గాంధీ చిరస్మ రణీయం అని పేర్కొన్నారు, నవతర రాజకీయ నాయకులకు ఇందిరమ్మ ఆదర్శమన్నారు కార్యక్రమంలో నాయకులు మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, కావటి భాస్కర్, కడారి రవి, కొయ్య డ ప్రభాకర్, మినుముల వెంకట రెడ్డి, ఇబ్రహీం పాష, రంగు రాజు, బిర్రు రామాంజనేయులు, ఆనంద్, కనకయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ పోటీలో ప్రతిభ చాటిన క్రీడాకారిణి ని అభినందించిన పోలీస్ కమిషనర్..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 1 ( అక్షరంన్యూస్)

ఇటీవల ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (గుంటూరు)లో జరిగిన 35వ సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో మిడ్‌లే రిలేలో పాల్గొని 3వ స్థానం సాధించి సత్తా చాటిన ఖమ్మం యూనిట్ హెూంగార్డు రహీమ్ కుమార్తె షేక్.ఆఫ్రిన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. ఖమ్మం అథ్లెటిక్స్ కోచ్ గౌస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న షేక్.ఆఫ్రిన్ హైదరాబాదు ఉస్మానియా యూనివర్శిటీ గ్రౌండ్స్ లో జరిగిన 10వ తెలంగాణ స్టేట్ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, హనుమకొండ జెఏన్ స్టేడియంలో జరిగిన 10 వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్. కరీంనగర్ ప్రాంతీయ హస్టల్ లో జరిగిన 9వ తెలంగాణ రాష్ట్ర సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ 200,400 మీటర్లలో ట్రీబుల్ జంప్ అథ్లెటిక్స్ క్రీడ పోటీలలో పాల్గొని ప్రతిభ చాటి పతాకాలను సాధించారు. అర్ ఐ సురేష్ పాల్గొన్నారు.

## ఇంటికెళ్లి పరామర్శించి మ నోధైర్యం కల్పించారు..



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్1/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని వెల్లుట్ల గ్రామానికిచెందిన కన్యబోయిన అంజయ్య అనారోగ్యకారణాలతోగత కొన్ని రోజులనుండిఇబ్బందులనుఎదుర్కొంటు న్నారువిషయంతెలుసుకున్నఎల్లారెడ్డిమాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనా రాయణ అతని ఇంటికెళ్లి పరామర్శించి మ నోధైర్యం కల్పించారు ఈ కార్యక్రమంలో ఆ యనవెంటమాజీ ఎంపీటీసీ గంటసాయిలు కాంగ్రెస్ పార్టీ గ్రామఅధ్యక్షుడుయామ రాజ య్య యామసాయిలుతదితరులు పాల్గొ న్నారు

## మహిళ అదృశ్యం: కేసు నమోదు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 1/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రంలో నిరుద్రారంగ్రామానికి చెందిన మహిళ అదృ శ్యమైంది స్థానిక ఎస్సై బొజ్జ మహేష్ తెలి పిన వివరాల ప్రకారం రుద్రారం గ్రామానికి చెందిననాగమోళ్ళ బాబుకునలుగురు కూ తుళ్లు పెద్ద కూతురైన సరిత 24 తన భర్త తో గొడవపడి నెలరోజుల క్రితం తల్లి గారి ఇంటికి వచ్చి ఇక్కడే ఉంటుంది ఈనెల 29 వ తేదీ ఇంట్లో ఎవరికి చెప్పకుండా సరిత ఇంట్లోంచి వెళ్లిందని దీంతో సరిత తండ్రి అ యిన బాబు ఆమె కోసం వెతకగా ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో శుక్రవారం ఎ ల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు తం డ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ద ర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## సమగ్ర కుటుంబ ఇంటింటా సర్వేలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలి

**..... బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్**




లిలిసమగ్ర కులాల ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులు తెలుసుకునేందుకు సర్వే

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో సమగ్ర కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించినబీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -01 అక్షరం న్యూస్‌బీ

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనే విజయవంతం చేయాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు.

శుక్రవారం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ , బీసీ కమిషనర్ బాల మాయ దేవితో కలిసి కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సమగ్ర కులాల స్థితిగతుల పై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. అభిప్రాయాల సేకరణ కార్యక్రమం అనంతరం లిబీసి కమిషన్ చైర్మన్ నిరంజన్ పాత్రికేయులతో మాట్లాడుతూలి బృహత్తరమైన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, సమగ్రంగా అన్ని కులాల వారు ఎంతమంది, ఏ స్థితిగతులలో ఉన్నారో తెలుసుకుంటుందని అన్నారు. బీసీలకే పరిమితం కాకుండా ఓసిలు, ఎస్సీ, ఎస్టీ ,మైనారిటీ, సంచార జాతుల ఆర్థిక సామాజిక పరిస్థితి తెలుసుకునే ప్రయత్నం చేపట్టామని అన్నారు. బీసీ కమిషన్ ఎవరి ఒత్తిడులకు గురి కాకుండా ఉన్నది ఉన్నట్లు నివేదిక రూపొందించి సమర్పిస్తామని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అభిప్రాయాలు తెలియజేసిన వారు క్షేత్రస్థాయిలో జరిగే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొని ఎన్యుమరేటర్లకు వివరాలు తెలియజేయాలని చైర్మన్ సూచించారు.

జనాభాలో ఆయా వర్గాల జనాభా శాతం నిర్ధారించే బాధ్యత వారి పైనే ఉంటుందని, త్వరలో ప్రారంభమయ్యే ఇంటింటి సర్వే లో ప్రజలు పాల్గొని వారి వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ఈ విషయాన్ని ఏ కుల సంఘం విస్మరించరాదని అన్నారు. రాజకీయ పార్టీల విధి విధానాలు వేరైనప్పటికీ ఈ కార్యక్రమంలో ఆటంకాలు,అపోహలు సృష్టించే ప్రయత్నం చేయవద్దని ఆయన కోరారు.

కర్ణాటక లో చేపట్టిన సర్వే వివరాలు 10 సంవత్సరాలు గడిచిన బయట పెట్టలేదని , తెలంగాణలో మాత్రం పారదర్శకంగా సర్వే చేపడుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రితో సమావేశమై దీనిపై చర్చించిన సమయంలో అడ్వకేట్ జనరల్ సైతం పాల్గొన్నారని తెలిపారు. ప్రస్తుతం తాము ఒక పార్టీకి చెందిన వారం కాదని అన్నారు.

కోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామని అన్నారు. న్యాయ నిపుణుల సలహాల మేరకు బీసీ కమిషన్ కార్యక్రమాలు యాథా విధిగా కొనసాగు తాయని చైర్మన్ తెలిపారు. ఉదయం నుంచి అనేక మంది ప్రతినిధులు వారి విజ్ఞప్తి తెలియజేశారని, కులాల స్థితిగతుల గురించి కమిషన్ దృష్టికి తీసుకుని వచ్చారని అన్నారు.బీసీ కమిషన్ ఆహ్వానం మేరకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న 4 జిల్లాల కలెక్టర్లకు కమిషన్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల గోడు కలెక్టర్లు నేరుగా తెలుసుకోవడం మంచిదని, సమాజంలో ఉన్న అనేక కులాల గురించి మనకు తెలియదని, ఇటువంటి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అన్నారు.

బీసి కమిషన్ సభ్యులు మాట్లాడుతూ,లి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, డాక్టర్ సంజయ్, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ప్రజా ప్రతినిధులు రవీందర్ సింగ్, చెల్లా స్వరూప, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతిక మొదలగు ప్రజా ప్రతినిధులు గెస్ట్ హౌస్ కు వచ్చి తమను కలిసి అభిప్రాయాలు తెలియ జేశారని అన్నారు.

బిసి కుల గణన తెరమీదకి వచ్చిన తరువాత బీసీ కులాలే కాకుండా ఎస్సీ, ఎస్టీ, ఓసీలలోని అన్ని కులాలకు సంబంధించి లెక్కలు తేలాలని సర్వే జరుగుతుందని, అందులో భాగంగా బీసీ కమిషన్ సంబంధించి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ గురించి వచ్చినప్పటికీ ప్రజల స్థితిగతుల గురించి అందించిన అభిప్రాయాలను నోట్ చేసుకోవడం జరిగిందని అన్నారు. కులాలకు సంబంధించిన జనాభా, జీవన స్థితిగతుల వివరాలను రాబోయే 3,4 రోజులలో ప్రారంభమయ్యే కులాల సర్వేలో స్పష్టంగా అందజేయాలని సూచించారు. ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలు, డిమాండ్స్ నెరవేరాలంటే క్షేత్రస్థాయిలో జరిగే సర్వేలో క్రియాశీలకంగా పాల్గొనాలని, ఎన్యుమరేటర్లకు సహకరించి సమగ్ర సమాచారం అందించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ లు కోయ శ్రీహర్ష, సందీప్ కుమార్ ఝ, బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి కెయూ అంతర్ జిల్లా అథ్లెటిక్ పోటీలు




ఖమ్మం/ తల్లాడ నవంబర్ 1 (అక్షరంన్యూస్)

ఖమ్మం, స్పోర్ట్స్ : కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు అంతర్ జిల్లా అథ్లెటిక్ పోటీలు శనివారం నుంచి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు స్థానిక కాకతీయ యూనివర్సిటీ పీజీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో పోటీలకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరగనున్న ఈ పోటీలకు ఉమ్మడి అదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలకు చెందిన డిగ్రీ, పీజీ, ఫార్మసీ తదితర కళాశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొననున్నట్లు తెలిపారు. పురుషులు, మహిళల విభాగాలకు వేరువేరుగా నిర్వహించనున్న ఈ పోటీలలో 21 టీమ్ ల నుంచి సుమారు 200 మంది హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కే ప్రతాప్ రెడ్డి, రిజిస్టార్ ప్రొఫెసర్ పి మల్లారెడ్డి, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ వెంకయ్య, కేయూ క్యాంపస్ క్రీడా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రసాద్ రావు, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి సునీల్ రెడ్డి, వరంగల్ అదిలాబాద్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలకు 33 మంది క్రీడా అధ్యాపకులు పాల్గొంటారని వివరించారు. సమావేశంలో కేయూ క్రీడా కళాశాల, స్థానిక కళాశాల అధ్యాపకులు కె.ప్రసాదరావు, పి కోటి, పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధితకుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్01 :

మండలంలోని,గోవర్ధనగిరి గ్రామానికి చెందిన సంపతి నారాయణ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చె%శీ%దగా స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సంపతి నారాయణ రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు..ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ కుమార్,మాజీ సర్పంచ్ ముప్పిడి యాదగిరి,సీనియర్ నాయకులు వడాల స్వామి,సిలువేరు వెంకటయ్య, సంపతి మల్లారెడ్డి,రమేష్,చాట్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## నేటి మహిళా చైతన్యానికి ఇందిరమ్మయే నిజమైన స్ఫూర్తి...




**ఇందిరమ్మ వర్ధంతి వేడుకలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 1 (అక్షరంన్యూస్)

నేటి మహిళా చైతన్యానికే కాకుండా, యువ రాజకీయ నాయకులకు, ఇందిరా గాంధీ ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచిపోయిందని, నాలుగు దశాబ్దాల మరణానంతరం కూడా భారతదేశము ఇందిరమ్మ యొక్క పథకాలను గుర్తు చేసుకుంటుందని, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు.

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 41వ వర్ధంతిని పురస్కరించుకుని ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తండ్రికి తగ్గ కూతురిగా, ఒక ప్రధానమంత్రిగా దేశ రాజకీయ చిత్రపటాన్ని, నైసర్గిక స్వరూపాన్ని మార్చి, అప్పటివరకు మన దేశ సైన్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పి, పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో గెలవడం జరిగింది. ఫోక్రాన్ లో అణు పరీక్షలు జరిపించి ప్రపంచానికి భారతదేశ సత్తా ఏమిటోచూపించింది. గరీబీ హటావో అనే నినాదంతో దేశమంతటా 36వేల కిలోమీటర్లు యాత్రలు చేసి దాదాపు 300 సభలు నిర్వహించి ఈ దేశంలో ఉన్న పేదరికాన్ని నిర్మూలించాలని ప్రయత్నం చేసిన వ్యక్తి ఇందిరాగాంధీ అని కొనియాడారు. తన రాజకీయ ప్రత్యర్థుల కుట్రలను చేదించడానికి ఎమర్జెన్సీ ప్రకటించిన ఘనత ఇందిరాగాంధీకే దక్కిందని, తెలిపారు. ఎంతో మేధావిగా పేరు పొందిన ఇందిరాగాంధీ తన స్వగృహంలో అక్టోబర్ 31 1984 న, తన అంగరక్షకుల చేత హత్య గావించపడడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్య, భూక్య నాగేంద్రబాబు, గుగులోతు రవి, పాటిబండ్ల ప్రసాదు, మేకల మహేష్ బాబు పల్లపు ప్రతాప్ కుమార్, బొగ్గారపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధమా... ఎక్కడ..?

**మండల వ్యాప్తంగా గుట్కా క్రయ, విక్రయాలు...**

**కొట్టోచిన్నట్లు కనపడుతున్న సంబంధిత శాఖ నిర్లక్ష్యం...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపహాడ్/నవంబర్-1/అక్షరం న్యూస్ /

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుట్కా అమ్మకాలను జరుపకూడదని నిబంధనలు జారిచేసినప్పటికి,గుట్కా, విమల్, అంబర్, లాంటి మత్తు పదార్దాల అమ్మకాలు ఇంకా జోరుగానే కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలోనే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా నిషేధిత గుట్కా క్రయ, విక్రయాలు జోరుగానే జరుగుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బూర్గంపహాడ్, సారపాక, బంజార ప్రాంతాల తో పాటుగా పలు ప్రాంతాలలో ఉన్న కిరాణా, బడ్డీ కోట్లు,టీ దుకాణలలో గుట్కా అమ్మకాలు జోరుగా జరుపుతున్నప్పటికి సంబంధిత శాఖ అధికారులు మాత్రం, చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.ముఖ్యంగా బూర్గంపహాడ్, సారపాక ప్రాంతాలలో నిషేధిత గుట్కా అమ్మకాలకు హద్దు అదుపు లేకుండా యదేచ్చగా అమ్మకాలు జరుపుతున్నారు. కొంతమంది వ్యాపారస్తులు ధనాపేక్ష ధ్యేయంగా నిషేధిత గుట్కాల అమ్మకాలను జరపడం వల్ల వాటిని తిని,వ్యసనాలకు బానిసలైన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు గుట్కా అమ్మకాలు జరిపే వారిపై దృష్టి సారించి, చర్యలు చేపట్టాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609